సూర్య
దిన పత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 8 । అక్టోబర్ । 2024 । పేజీలు : 18



## లలిత మహా త్రిపుర సుందరిగా శ్రీ భద్రకాళి అమ్మవారు



2 లో

ఫోస్ట్ మార్టం రూంకు

కరెంట్ కరువు

పోస్ట్ మార్టం కట్టారు కనీస

సౌకర్యాలు మరిచారు

# టార్చ్ లైట్ వెలుగులో పోస్ట్ మార్టం






వరంగల్ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 0 7, మేజర్ న్యూస్: పోస్టుమార్టం కట్టారు... కనీసం సౌకర్యాలు మరి చారు... ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో విధిలేని పరిస్థితిలో డాక్టర్లు టార్చ్ లైట్ వెలుగులో పోస్టుమార్టం చేసిన సంఘటన సామాజిక మాధ్యమాలలో వైరల్ కావడంతో తీవ్ర చర్చకు దారి తీస్తుంది. వర్ధన్నపేట మిగతా 2లో..

## ముదిరాజులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య

జఫర్‌ఘడ్ పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ

ఎంపీ కడియం కావ్యను సన్మానించిన ముదిరాజ్ సంఘం

జఫర్గడ్ మండల లో ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయం



7 లో



2 లో

## రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

2 వేల కోట్ల టర్నోవర్ కు చేరుకున్న లావాదేవీలు

తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

## విష జ్వరంతో ఏబిపిఎం ఉద్యోగి మృతి



5 లో

### లలిత మహా త్రిపుర సుందరిగా

## శ్రీ భద్రకాళి అమ్మ వారు

### అమ్మ వారిని దర్శించుకున్నఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, కుడా చైర్మన్ ఇనగాల



హనుమకొండ , అక్టోబర్ 07, మేజర్ న్యూస్ : శ్రీ భద్రకాళి అమ్మ వారు సోమ వారం లలిత మహా త్రిపుర సుందరిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. వరంగల్ నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవ స్థానంలో దేవి శరన్నవ రాత్రులు సోమవారం నాటికి ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం నిర్వర్తించిన అనంతరం దేవాలయ అర్చకులు అమ్మ వారిని లలితా మహా త్రిపుర సుందరిగా అలంకరించి అంగీకర ప్రార్థనలు జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని రాజరాజేశ్వరి(లలిత) గా అలంక రించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు ఆలయానికి విచ్చేసి అమ్మ వారిని దర్శించు కొని శ్రీ లలితా మహాయాగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులకు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలకు ఆలయ కార్య నిర్వహణాధికారి శేషు భారతి , ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు ఘన స్వాగతం పలికారు. పూజనంతరం మహదాశీర్వచనం జరిపి అమ్మ వారి శేష వస్త్రాలు , ప్రసాదాలు అందచేశారు.



# టార్చ్ లైట్ వెలుగులో పోస్ట్ మార్టం

మొదటి పేజీ తరువాయి..

నియోజకవర్గం ఐనవోలు మండలం వెంకటాపురం గ్రామం లో ఆదివారం సాయంత్రం పిడుగు పడి శ్రావణి,రాజు మృతి చెందిన సంగతి తెలిసిందే. చిన్న వయసు లో మరణించిన వారి పట్ల వెంకటాపురం గ్రామ ప్రజలంత కన్నీరు మున్నీరవుతున్నారు. మృతుల బాడిని పోస్ట్ మార్టం నిమిత్తం వర్ధన్నపేట స్థానిక పోస్ట్ మార్టం కు తీసుకొని పోగా అక్కడ ఉన్నటువంటి డ్యూటీ డాక్టర్ టార్చ్ లైట్ వెలుగు లో పోస్ట్ మార్టం చేయడం అది సామాజిక మాధ్యమాలలో వైరల్ కావడం తో తీవ్ర చర్చకు దారి తీస్తుంది. లక్షలు పెట్టి నూతనంగా పోస్ట్ మార్టం కట్టి కనీసం విద్యుత్ కు సరైన మార్గం చూపక పోవడం పట్ల పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న పోస్ట్ మార్టం గదిలో కనీసం కరెంటు సప్లై లేదు.నీటి సౌకర్యం లేదని ఆవేదన చెందారు. ఇప్పటికైనా పోస్ట్ మార్టం గదికి విద్యుత్ సౌకర్యం,నీటి సౌకర్యం కల్పించి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేశారు. జరిగిన సంఘటన పై కలెక్టర్, సంబంధిత అధికారులు చొరవ చూపి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.






# రుణమాఫీ పొందిన రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

### 2 వేల కోట్ల టర్నోవర్ కు చేరుకున్న లావాదేవీలు

### తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్

### చైర్మన్ మార్నేని రవీందర్ రావు

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): 2 వేల కోట్ల టర్నోవర్ సాధించినట్లు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు తెలిపారు. సోమవారంవరంగల్ జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్





చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో, సీఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా బ్యాంక్ ద్వారా 2 వేల కోట్ల టర్నోవర్ సాధించిన శుభ సందర్బంగా బ్యాంక్ సిబ్బందితో కలసి చైర్మన్ కేక్ కట్ చేశారు. దీనికి సహకరించిన బ్యాంక్ పాలక వర్గానికి,ఉద్యోగ మిత్రులకు,సహకార సంఘాల అధ్యక్షులకు, ఖాతాదారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సందర్భంగా మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూరుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వవలసిందిగా సూచించారు. బ్యాంకింగ్ సేవల విషయంలో ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరతగతిన అందించాలని సూచించారు.అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్, ఆదార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. అర్హులైన రైతుల యొక్క రుణాలను ప్రభుత్వానికి సమర్పించడంలో అలసత్వాన్ని ప్రదర్శించిన సంఘాల సిబ్బందిని భాద్యులను చేయవలసిందిగా సంబధిత డిసిఓ లకు సమాచారం ఇవ్వాలని బ్యాంక్ సీఈఓ లను ఆదేశించారు.లోన్ రికవరీ మరియు పాలసీ మార్గదర్శకాలపై,విద్య రుణాలు,దీర్ఘకాలిక రుణాలు, బంగారం రుణాలు,డిపాజిట్స్ పై వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్, జిఎం ఉషా, డిజిఎం అశోక్, ఏజిఎంలు మధు,స్రవంతి,కృష్ణ మోహన్,రాజునాయక్,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు,సీఈఓలు పాల్గొన్నారు..

## ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్ధేశ్వరుడు



చెన్నారావుపేట అక్టోబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): ఆశ్వియుజ సోమవారం పంచమి సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వరాలయంలో శ్రీ సిద్ధేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రిలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం భక్తులు పాల్గొని శ్రీ సిద్ధేశ్వరుడికి మొక్కులు చెల్లించుకున్నారు.

## ఖాదర్ పేటలో యువసేన యూత్ ఎన్నిక





చెన్నారావుపేట అక్టోబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో యువసేన యూత్ అధ్యక్షులుగాకూస రాజశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉపాధ్యక్షులుగా నల్ల గణేష్, కార్యదర్శిగా కూస వెంకటేష్,కోశాధికారిగా పెంతల రంజిత్,సలహాదారులుగా ఎరుకల ప్రశాంత్, అరిగెల ప్రవీణ్ సభ్యులుగాకూస రాజేష్, సింగిరెడ్డి సురేష్,పెంతల ప్రవీణ్, కొనుకటి అఖిల్,వైనాల సందీప్,పెండ్లి శ్రావణ్, కృష్ణ,పెండ్లి రఘువరన్ లను ఎన్నుకున్నట్లు సోమవారం తెలిపారు.

## చెన్నారావుపేటలో సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు



చెన్నారావుపేట అక్టోబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): ఈనెల 10వ తేదీన గురువారం సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని చెన్నారావుపేట గ్రామంలో ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. సోమవారం బతుకమ్మ ఆడే ప్రదేశం వద్ద, అలాగే మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేసే స్థలాలను గ్రామపంచాయతీ సిబ్బంది మంగ సాంబయ్య, మేకల కృష్ణ, కుసుమ సురేందర్, లింగయ్య, శ్రీను, రమేష్, వెంకటేష్ లు శుభ్రం చేశారు. అలాగే రోడ్లకు ఇరువైపుల మీరుమిట్లు కొలిపే లైట్లను కూడా అమరుస్తున్నారు.


## అక్రమ ఇసుక దందా ను అరికట్టండి

### తాసిల్దార్‌కు వినతి పత్రం అంద చేసిన పులి శ్రీనివాస్ రెడ్డి

మొగుళ్ల పల్లి అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య ) : మొగు ళ్ళపల్లి మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమం గా ఇసుక రవాణా చేస్తున్నారని భారత్ కిసాన్ సంఘం అధ్య క్షుడు పులి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అయన తాసి ల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొరికిశాల, బద్దంపల్లి, ఇస్సిపేట, బంగ్లా పల్లి, వేముల పల్లి, తదితర గ్రామాలలో విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతుంది అని అన్నారు. మొగుళ్ళపల్లి పెద్దవా గునుండి వందల ట్రాక్టర్లలో ఇసుకను సమీప పట్టణ ప్రాంతా లకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని అక్రమ ఇసుక దందాను అరికట్టాలని తెలిపారు.

# లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం

### శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు అందుకున్న అమ్మవారు



నెక్కొండ అక్టోబర్ 7: సృష్టి స్థితి లయలకి ప్రతీకాత్మకమై మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి స్వరూపిణి అయిన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు సోమవారం భక్తులకు దర్శనం ఇచ్చారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఐదవ రోజున సోమవారం ఉదయం అమ్మవారిని లలిత త్రిపుర సుందరి రూపంలో కొలిచినట్లు ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి తెలిపారు . దశమహావిద్యలలో ఒకరైన లలిత అమ్మవారి ఉపాసన ఎంతో ప్రశస్తమైనదని, సౌందర్యలహరి-లలిత సహస్రనామ పారాయణ చేసి భక్తులు తమ కోరికలు ఈడేర్చుకుంటూ పరవశించిపోతారని వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ఈ సందర్భంగా తెలిపారు. భక్తులకు శ్రేయస్సు, రక్షణతో పాటు శత్రు విధ్వంసం సృష్టించే మహిమాన్విత లలిత అమ్మవారిని భక్తులు భక్తి శ్రద్ధలతో కొలిచి అద్భుత ఫలితాలు పొందిన వారెందరో ఉన్నారన్నారు. ఆలయంలో ల పూజకు హాజరైన భక్తులు అమ్మవారిని నారింజ రంగు వస్త్రధారణలో అలంకరించి శర్కరాన్నం ప్రసాదంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో సాగిన నిత్య పూజలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్ కొత్తకొండ గణేష్, భవాని మాలధారులు దుగ్యాల నిఖిల్ అయిల ఆదిత్య, గుండం ప్రశాంత్, విగ్రహ దాతలు మార్త రాజు రజిత, చల్ల ధర్మారెడ్డి-రమాదేవి, కుడికాల రఘువీర్-శ్రీలేఖ ,ఐల విజయ్ -సరస్వతి దంపతులు, కళ్యాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.ఘనంగా రుద్రాభిషేకం... నెక్కొండ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే రుద్రాభిషేక కార్యక్రమాలు ఘనంగా సాగాయి. ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధి కుడికాల రఘువీర్ శ్రీలేఖ దంపతులు స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. రుద్రాభిషేక అనంతరం దుర్గా అమ్మవారి పూజలలో పాల్గొన్నారు.





# పర్యావరణహితానికి క్లాత్ బ్యాగులను వినియోగించాలి

### ప్లాస్టిక్ రహిత ప్రాంగణంగా కలెక్టరేట్

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 07, మేజర్ న్యూస్: పర్యావరణ హితానికి క్లాత్ బ్యాగులనే వినియోగించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీ ణ్య అన్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో మెప్మా ఆధ్వర్యంలో తయారుచేసిన పర్యావరణహిత క్లాత్ బ్యాగులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందని తెలిపారు. పర్యావరణ హితానికి క్లాత్ బ్యాగులనే వినియోగించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిళ్ల నియంత్రణకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. దీంతో ప్లాస్టిక్ రహిత ప్రాంగణంగా కలెక్టరేట్ ఉండేటట్టు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో తగ్గించుకొని పర్యావరణహిత బ్యాగులు, ఇతర వస్తువులనే వినియోగించాలన్నారు. పర్యావరణహితం కోసం మెప్మా ఆధ్వర్యంలో క్లాత్ బ్యాగులను తయారుచేసి అందుబాటు ధరలలో తీసుకురావటం అభినంద నీయమన్నారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్ డాక్టర్ కె నారాయణ, మెప్మా అధికారులు రజిత రాణి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహా చండి దేవి అవతారంలో అమ్మవారు

### ఎల్లాయగూడెంలో ప్రత్యేక పూజలు



చెన్నారావుపేట అక్టోబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): శ్రీ మహా చండీ దేవి అవతారంలో దుర్గాదేవి అమ్మవారు సోమవారం దర్శనమిచ్చారు. మండలం లోని ఎల్లాయగూడెం గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గాదేవి అమ్మవారిని ఐదవ రోజు మహా చండి దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరబోయిన మనీషా రాజు, మౌనిక అరవింద్, కోమల బిక్షపతిలు పూజలో కూర్చున్నారు. అనంతరం భక్తులు పాల్గొని దుర్గాదేవి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వేళలో కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. బోనాల ప్రియాంక రజనీకాంత్, పెండ్యాల ప్రియదర్శిని కరుణాకర్ దంపతులు కుంకుమార్చన పూజకు హాజరయ్యే మహిళలకు జాకెట్ పీసులను అందించారు. అలాగే బెజ్జంకి ఝాన్సీ రాణి ప్రదీప్ (మనోజ్) లు కుంకుమార్చన పూజలో పాల్గొన్న మహిళలకు కుంకుమను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మంచోజు మనోజ్ కుమార్, భక్తులు, నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత రూపంలో గణపేశ్వరుడు



గణపురం అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య:దేవి శరన్నవరాత్రుల ను పురస్కరించుకొని సోమవారం కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గణపేశ్వరుడిని దుర్గామాత రూపంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు రుద్రాభిషేకం లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేశారు.

## లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో అమ్మవారు



చెన్నారావుపేట అక్టోబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గాదేవి అమ్మవారు సోమవారం దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం దుర్గాదేవి అమ్మవారిని లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో అలంకరించారు. ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, గణేష్ శాస్త్రి, సాయి శాస్త్రిలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులు పాల్గొని తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు.

## నెక్కొండ తండాలో చండీ దేవికి పూజలు



నెక్కొండ, అక్టోబర్ 7: నెక్కొండ తండాలో సోమవారం దుర్గా అమ్మవారిని చండికా దేవి రూపంలో అలంకరించి భక్తులు పూజలు చేశారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవ మండపంలో ఐదవ రోజున దుర్గ అమ్మవారిని చండీ దేవిగా కొలిచారు. వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు సాగాయి.భవాని మాలదారులు శ్రీకాంత్, రవికుమార్, మహేష్ దంపతులు శ్రీమాన్,రమేష్ తదితరులు పూజలు చేసారు.





## కలెక్టర్ ను కలిసిన దసరా ఉత్సవ కమిటీ

కాశిబుగ్గ 07 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు దుపం సంపత్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాను మర్యాదపూర్వకంగా కలిసి కాశిబుగ్గ బతుకమ్మ, దసరా ఉత్సవాల కావలసిన ఏర్పాట్లపై వినతి పత్రాన్ని అందజేసినారు. గత 38 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలకు రావణాసురవధ కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్ల గురించి దసరా ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పనులు చేపట్టాలని దసరా ఉత్సవ సమితి కలెక్టర్ ను కోరినారు. కలెక్టర్ మాట్లాడుతూ కాశిబుగ్గ బతుకమ్మ దసరా ఉత్సవాలకు ఉన్నత అధికారులకు, జిల్లా యంత్రాంగానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని పనులు చేపట్టే విధంగా ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ఆదేశించినారు. కలెక్టర్ ను కలిసిన వారిలో ఉత్సవ కమిటీ కన్వీనర్ బయ్య స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్,19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ లత భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపల్లి రాజ్ కుమార్, గోరంట్ల మనోహర్, సిద్దోజు శ్రీనివాస్, సిలువేరు థామస్,దాసరి రాజేష్, ఓం ప్రకాష్ కొలారియా, కూచన రవీందర్, రామ యాదగిరి, సిందం చంద్రశేఖర్, కేతిరి రాజశేఖర్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



గణపురం అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలో సోమవారం బతుకమ్మ పండుగ ఏర్పాట్లను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాలతో గణపురం మండల కేంద్రంలో బతుకమ్మ ఆడే స్థలాన్ని, కొనసాగుతున్న పనులను ఈ సందర్భంగా వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్.సీనియర్ నాయకులు మండ అశోక్ . గ్రామపంచాయతీ సిబ్బంది మార్క రమేష్.కర్కరాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



జఫర్ ఘడ్, అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి (జి) లోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2003 – 04 సంవత్సరానికి చెందిన పదవ తరగతి ఫస్ట్ బ్యాచ్ ఆధ్వర్యం లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులతో కలిసి పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు . గురువుల బాగోగులను కూడా అడిగి తెలుసుకున్నారు . అనంతరం గురువులను శాలువలతో , షీల్ లతో సన్మానించారు . కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ గురువుల తో కలిసి ఆత్మీయ విందు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు , విద్యార్థులు పాల్గొన్నారు .

## కోట గుళ్ళు దేవాలయానికి నూనె క్యాన్ల వితరణ




గణపురం అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ దేవాలయానికి భూపాలపల్లి వాస్తవ్యులు మాజీ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ సునీత దంపతులు రూ.6 వేల తో నూనె క్యాన్లను అందజేశారు. సోమవారం పర్వదినం సందర్భంగా స్వామివారికి వారు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు శాలుబాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆలయానికి నూనెను అందజేసిన రమేష్ గౌడ్ సునీత దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు సింగపూరం ఇమ్మానుయెల్ రాజ్ పరామర్శ



జఫర్ గడ్, అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: జఫర్ ఘడ్ మండలం కేంద్రంలోని వడ్డెగూడెం నికి చెందిన కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బాబు తల్లి బొండవ్వ(76) మరణించడంతో వారి కుటుంబాన్ని స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగపురం ఇందిర కుమారుడు సింగపురం ఇమ్మానుయల్ రాజ్ పరామర్శించి మృతురాలి ప్రాంతీయ దేహం పై పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం ఐ తమ్మడపల్లి గ్రామానికి చెందిన జంగిళి వెంకటమ్మ మృతి చెందగా వారి కుటుం సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు బుల్లె పరుశురాములు,మండల వైస్ ప్రెసిడెంట్ అంజాద్,సోషల్ మీడియా ఇన్చార్జి రాజు కుమార్,ఉపాధ్యక్షుడు గర్ధాసి సదానందం, సీనియర్ నాయకులు రడపాక దానియేలు,మర్రి రమేష్,వంగ సమయ్య, బుల్లె రామరాజు,ఏడ్ల నర్సయ్య,జంగిళి శేఖర్, సీనియర్ నాయకులు మామిడి శీనయ్య, మర్రి రమేష్, శివరాజు యాదవ్,నక్క ప్రభాకర్, సింగపురం దయాకర్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కాశిబుగ్గ 07 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ లోని కాశీబుగ్గ నరేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007-08 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, విద్యార్థులు తమ పాఠశాల జీవితంలో గడిపిన అపూర్వ క్షణాలను పంచుకున్నారు.ఉదయాన్నే ప్రారంభమైన ఈ సమ్మేళనం వివిధ కార్యక్రమాలతో అలరించింది. పూర్వ విద్యార్థులు, అప్పటి ఉపాధ్యాయులతో కలిసి అనుభవాలను పంచుకుంటూ, తమ కెరీర్లో సాధించిన విజయాలను ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి, ఇందులో గానం, నృత్యం వంటి ఎన్నో ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.అతిథులుగా విచ్చేసిన అప్పటి,ఇప్పటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాఠశాలలో గడిపిన రోజులను గుర్తుచేసుకుంటూ, పాఠశాల అభివృద్ధి గురించి వివరించారు. విద్యార్థుల విజయాలను ప్రశంసిస్తూ, పాఠశాల విద్యా ప్రమాణాలు ఎలాగు ఉన్నతంగా నిలిచాయని తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ పాఠశాల పట్ల ఉన్న కృతజ్ఞతలు తెలియజేస్తూ, పాఠశాల అభివృద్ధి కోసం సాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా అందరూ కలిసి విందు భోజనం ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్, నెహ్రూ, రాజు ,శ్రీనిధి ,చంద్రశేఖర్ ,శ్రీమాన్,నారాయణ, ఐళేశ్వర్,మహేశ్వరి,శార్వాణి ,శేషిపని పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదు

### బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే



వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 7 సూర్య : ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం లో జాప్యం తగదని బల్దియా కమీషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో కమీషనర్ పాల్గొని ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు.ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ శానిటేషన్ ఇంజనీరింగ్ విభాగాల్లో గ్రీవెన్స్ పెండింగ్ అధిక సంఖ్యలో ఉన్నాయని వచ్చే గ్రీవెన్స్ లోగా 80 శాతం దరఖాస్తులు పరిష్కారం కావాలని కమీషనర్ అన్నారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్17,హెల్త్ సానిటేషన్ 09,ప్రాపర్టీ టాక్స్ (రెవెన్యూ) 08,టౌన్ ప్లానింగ్ 33,ఎలక్ట్రికల్ 01, హార్టికల్చర్ 02 ల నుండి ప్రజావాణి లో వచ్చిన మొత్తం ఫిర్యాదుల సంఖ్య 70. వీటి పై త్వరగా పరిష్కారం చూపాలన్నారు.ఇట్టి కార్యక్రమం లో ఎస్ ఈ లు ప్రవీణ్, చంద్ర, రాజయ్య సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, బయలజిస్ట్ మాధవరెడ్డి,హెచ్ ఓ రమేష్,డి ఎఫ్ ఓ శంకర్ లింగం, టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఇన్చార్జి సి పి రవీంద్ర,డిప్యూటీ కమిషనర్ లు కృష్ణా రెడ్డి,ప్రసన్న,రాణి,ఎం హెచ్ ఓ డా.రాజేష్,టి ఓ బిర్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## విష జ్వరంతో ఏబిపిఎం ఉద్యోగి మృతి




తాడ్వాయి అక్టోబర్ 07మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ఊరట్టం కాలనీ చెందిన (ఏబీపీఎం) కుర్రి రత్నకుమారి (45) విష జ్వరంతో మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కుర్రి రత్నకుమారి (అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్మాస్టర్ ) గత నాలుగు రోజుల నుండి జ్వరం రావడంతో నార్లాపూర్ గ్రామంలో ఆర్ఎంపీ డాక్టర్ కాడ వైద్యం చేసుకుంది. ఆదివారం సాయంత్రం జ్వరం ఎక్కువగా రావడంతో వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాడు. దీంతో రత్నకుమారి పరిస్థితి విషమంగా మారింది.కుటుంబ సభ్యులు గమనించి,వెంటనే ములుగు ఏరియా హాస్పిటల్ కి తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యంలోనే రత్నకుమారి మృతి చెందారు.రత్న కుమారికి ఒక కొడుకు భాస్కర్,ఒక కూతురు ఉన్నారు. కాగా రత్నకుమారి భర్త సుమారు గత పది సంవత్సరాల క్రితమే మృతి చెందాడు. ఆమె కష్టం చేసుకుంటూ కూతురు పెళ్లి చేసింది. ఇప్పుడు కొడుకు అనాధగా మారాడు. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అక్టోబర్ 9 కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్7,మేజర్ న్యూస్(సూర్య): ఈ నెల 9న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేసే నియామక పత్రాల కార్యక్రమానికి వెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఈనెల 9వ తేదీన ఎల్.బి స్టేడియంలో జరిగే నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుల నియామక పత్రాలను అందజేసే కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డి.ఎస్సీ. నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన 376 మంది నూతన ఉపాధ్యాయులకు ఈనెల 9న నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని అందుకు అభ్యర్థులు ఒకరోజు ముందస్తుగా జిల్లా హెడ్ క్వార్టర్ కి వచ్చే విధంగా చూడాలని, వారికి అవసరమైన వసతి ఏర్పాట్లను చేయాలని, అభ్యర్థులను హైదరాబాదు ఎల్.బి స్టేడియంకు చేరవేయడానికి 8 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు అల్పాహారం, భోజన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రతి బస్సులో ఒక పోలీస్,రెవెన్యు, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని, పర్యవేక్షణకై లైజన్ అధికారులను నియమించాల న్నారు. జిల్లా నుండి బయలు దేరిన



బస్సుల యొక్క ట్రాకింగ్ ప్రక్రియ మొత్తాన్ని చూసుకోవాల్సిందిగా ఈ.డీస్ట్రిక్ మేనేజర్ కు సూచించారు.ఈ సమీక్షలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జెడ్.పి.సీ.ఈ.ఓ నర్మద,డి.పి.ఓ హరిప్రసాద్,ట్రైబల్ వేల్ఫేర్ అధికారి సైదా, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, జిల్లా విద్యాధికారి రాజేశ్వరరావు, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఈ.డిస్ట్రిక్ట మేనేజర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

### ప్రజావాణికి 26 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు సూర్య ప్రతినిధి, అక్టోబర్ 07, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన 26 మంది దరఖాస్తు దారుల వద్ద నుండి అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి స్వీకరించారు. అట్టి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 26 దరఖాస్తులు రాగా 13 భూ సమస్యలకు సంబంధించినవి ,2 ఉపాధి కల్పించుటకు, 3 లోన్లు మంజూరు కోరుతూ, 8 ఇతర కార్యాలయాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిసిఎస్ఓ షహ ఫైసుల్ హుస్సేని, డిఎండిసిఎస్ఓ రాం పతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఈఓ పాణి, సిపిఓ ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు



పాల్గొన్నారు.





## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

హనుమకొండ, అక్టోబర్ 07, మేజర్ న్యూస్: వరంగల్ లోని శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి (దసరా) మహోత్సవము లో ఐదవ రోజు సోమవారం శ్రీ భద్రకాళి అమ్మవారు శ్రీ రాజ రాజేశ్వరి లలిత త్రిపుర





సుందరి మాతగా భక్తులకు దర్శనం ఇచ్చింది. వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భద్రకాళి ఆలయాన్ని సందర్శించేందకు వచ్చిన సందర్భంగా అర్చకులు, అధికారులు ఇనగాలకు ఘన స్వాగతం పలికారు. వేదపండితుల నుంచి ఆశీర్వచనాలు అందుకున్నారు.



## ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించిన బుక్ లెట్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి ,అక్టోబర్ 07, మేజర్ న్యూస్: రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించి జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవల వివరాలతో కూడిన బుక్ లెట్ ను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆవిష్కరించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో ఆరోగ్యశ్రీ పథకంలో అందించే శస్త్ర చికిత్సలు, థెరపీల వివరాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రూపొందించిన బుక్ లెట్ ను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా అందించే శస్త్ర చికిత్సలు, థెరపీల వివరాలను కలిగిన బుక్ లెట్ ను అందుబాటులోకి తీసుక రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షున్ని సన్మానించిన ఆర్యవైశ్యులు



జఫర్ గఢ్, అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: ఆర్యవైశ్య సంఘం జనగాం జిల్లా అధ్యక్షు నిగా నూతనంగా ఎన్నికైన గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ను మండల ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున సన్మానించారు.జఫర్ గడ్ లో ఆర్యవైశ్య మహిళలు జరుపుకున్న బతుకమ్మ సంబురాల కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ ను,వాసవి వనిత జిల్లా అధ్యక్షురాలు పడకంటి వరూధినిని వైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున శాలువలు,మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిట్టిమళ్ళ కృష్ణమూర్తి ,రేవూరి రమేష్ ,గందె సోమన్న,అంచూరి యుగంధర్ ,బజ్జూరి మణికాంత్, బొనగిరి శ్రవణ్ కుమార్ ,దాంశెట్టి సోమన్న, దొడ్డ రమేష్, పాలకుర్తి రాజయ్య,గందె సీతారాములు,ఇమ్మడి అశోక్ బజ్జూరి సంతోష్ ,బెలిదె హరిశంకర్ ,రాజ్ కుమార్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను

# పరిశీలించి పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్17,మేజర్ న్యూస్ (సూర్య):ప్రజలు ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి లో జిల్లా స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం.డేవిడ్ లతో కలిసి జిల్లా





కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల కు సంబంధించి వచ్చిన మొత్తం (74) దరఖాస్తులను అధికారులు పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్.పి.సీ.ఈ.ఓ నర్మద,డి.సీ.ఓ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి జి.మరియన్న,ఏ.డి.సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,డి.పి.ఓ హరిప్రసాద్, మండల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టాను వెంటనే రద్దు చేయాలి

### జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన లింగగిరి గ్రామస్తులు

చెన్నారావుపేట అక్టోబర్ 7 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన సముద్రాల సుదర్శనా చార్యులు అక్రమంగా చేసుకున్న పట్టాను రద్దు చేయాలని లింగగిరి గ్రామ మాజీ సర్పంచ్ లు మాదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేష్, మాదారపు చంద్రయ్య, మాజీ ఎంపిటిసి పరకాల లక్ష్మీ రాజన్నలు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వారు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే గ్రామానికి చెందిన సుదర్శన చార్యులుకు కేవలం 18 గుంటల భూమి మాత్రమే ఉందన్నారు. కాని సర్వే నెంబర్లు 302/1/3, 305/1, 305/2, 305/3, 305/4, 305/5, 311/1, 311/2 లలో గ్రామానికి చెందిన కొంతమంది రైతుల భూమిని (ఖాతా నెంబర్ 700) అక్రమంగా సుమారు 4 ఎకరాల 9 గుంటల భూమిని పట్టా చేసుకున్నాడన్నారు. అందులో బతుకమ్మ స్థలం కూడా ఉందని తెలిపారు. ఆ భూమిని వేరే వారికి అమ్మకానికి పెట్టాడన్నారు. వెంటనే పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మల్లం సాగర్, బూడిద వెంకన్న, అనుముల



శ్రీనివాస్, దాసరి అశోక్, చిందం కుమార్, మేడబోయిన కుమారస్వామి, చీకటి చిన్న రాజు, పెద్ద రాజు, సాధబోయిన అశోక్, అంబాల శ్రీనివాస్, మాదారపు మనోహర్, రామ్ చంద్రు, పులి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 07 , మేజర్ న్యూస్: అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఎల్.బీ.స్టేడియంలో డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత కార్యక్రమం ఉన్నందున, జిల్లా నుంచి (220) మంది అభ్యర్థులను, 9న ఉదయం 9 గంటలకు 5 బస్సుల్లో తరలిస్తున్నట్లు తెలిపారు.ఇందు కోసం ఐడీ కార్డుల జారీ, లైజెనింగ్ అధికారుల నియామకం, భోజనం, వసతి, ఫ్లెక్సీ, ఐదుగురు వైద్యులు, ఇతర ఏర్పాట్లకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత డీఈఓ, డీపీఓ, పోలీసు, డీసీఎస్ఓ, డీఎం సీఎస్, డీఎంహెచ్ఓలను ఆదేశించారు. సీఎం ప్రజావాణి, జిల్లా స్థాయిలో పెండింగ్ లో ప్రజావాణి అర్జీలను వచ్చే వారం లోగా పరిష్కరించాలని సూచించారు. అలాగే మరో మూడు నెలల్లో ఈ-ఆఫీసు



ఫైలింగ్ ప్రారంభంకానున్నందున, ఆయా శాఖల జూనియర్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ లకు శిక్షణను త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ నెల మూడవ వారంలో కేరళ నుంచి జిల్లాలోని 20 గ్రామాల సందర్శనకు జాతీయ బృందం



రానుందని, గ్రామీణాభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించనుందని చెప్పారు. అందుకు సంబంధించి పెన్షన్, ఉపాధి హామీ పనులను పూర్తిచేయాలని, రికార్డులను, రిజిస్టర్ లను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత డీపీఓ, డీఆర్డీఓ అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీఓ కొమురయ్య, జెడ్పీ సీఈఓ సరిత, డీఆర్డీఓ వసంత, డీఈఓ రాము, డీపీవో స్వరూప, డీపీఓ రామారావు నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ముదిరాజులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య

### జఫర్ఘడ్ పెద్ద చెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ

### ఎంపీ కడియం కావ్యను సన్మానించిన ముదిరాజ్ సంఘం

### జఫర్గడ్ మండల లో ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయం

జఫర్ గడ్, అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య: ముదిరాజ్ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొని అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య లు అన్నారు. సోమవారం జఫర్గడ్ పెద్ద చెరువులో ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లలను ఎంపీ కడియం కావ్యతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు అన్న బోయిన బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా అనేకమైన రిజర్వాయర్లు ఉన్నాయని, రాబోయే రోజుల్లో జఫర్గడ్ మండలంలోని నశికల్ రిజర్వాయర్ తో పాటు పెద్ద చెరువును ఆన్లైన్ రిజర్వాయర్ గా అభివృద్ధి చేయడంతో మండల వ్యాప్తంగా సమృద్ధిగా నీరు



లభించి ఎలాంటి కరువు కాటకాలు ఉండవని0 ముదిరాజులకు చెరువుల చేప పిల్లలు పెంచుకొని జీవనోపాధిని సాగించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా 20 20 నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్లను ఏర్పాటు చేస్తుందని వాటిలో ఒకటి స్టేషన్ బన్పు నియోజకవర్గంలోని జఫర్గడ్ మండల కేంద్రానికి మంజూరు అయిందని ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పిల్లలకు ఉన్నతమైన విద్యను అందించడమే ప్రభుత్వ



లక్ష్యమని ఆయన తెలిపారు. మండలంలో అనేక అభివృద్ధి పనులకు త్వరలో మంజూరు వచ్చి పనులు ప్రారంభించి వెనుకబడిన జఫర్గడ్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజలు నాకు అత్యధిక మెజారిటీ ఇచ్చారని నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మత్స్యకారుల సొసైటీ సంఘం ఏడిఎఫ్ రాణా ప్రతాప్, ఆర్డిఓ వెంకన్న, తాసిల్దార్ శంకరయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ ఎంపీపీ



సుదర్శన్, ఎంపిటిసిల పురం మాజీ అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, మత్స్యకారుల సొసైటీ జిల్లా అధ్యక్షులు రాజు, సోమ నరసయ్య, ఇల్లందుల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కడియం ఎంపీ కావ్య పర్యటనలకు ఇందిరా వర్గం దూరం**

స్టేషన్గన్పూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా వర్గం నాయకులు గత కొన్ని రోజులుగా కడియం శ్రీహరి పాల్గొనే సభలు సమావేశాలలో పాల్గొనడం లేదు కడియం వైఖరి పై వారు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తుంది. ఎంపీ ఎన్నికలలో తన కూతురు గెలుపు కోసం తమను వాడుకొని ఎన్నికల అనంతరం తమకు సముచిత స్థానం ఇవ్వకుండా తమను ఆ గౌరవ పరుస్తున్నాడని మెజారిటీ ఇందిరా వర్గం నాయకులు ఆరోపిస్తున్నారు. కడియం వైఖరి పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తామని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో కడియం వర్గం, ఇందిరా వర్గం ఉప్పునిప్పులా ఉంది. నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తే తమ సత్తా చూపిస్తామని ఇంద్ర వర్గం నాయకులు బహిరంగంగానే అంటున్నారు. నిజంగానే నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తే పోటీ రసవత్తంగా మారనుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పెట్రోల్ పంపును ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట.అక్టోబర్07(మేజర్ న్యూస్ సూర్య);వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలోని 7వ వార్డు భవానికుంట తండాకు వెళ్లే మార్గంలో నూతన ఇండియన్ ఆయిల్ బంక్ ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం స్వయంగా వాహనాలకు డీజిల్ పెట్రోల్ కొట్టి బంక్ ని ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే ని బంక్ యాజమాన్యం శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు






## బిఎన్ఆర్ కెఎస్ రాష్ట్ర సమావేశంలో పాల్గొన్న వేములకోండ సంపత్

వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 7 సూర్య న్యూస్ : భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర సమావేశం లో రాష్ట్ర ప్రచార కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇంచార్జి వేములకోండ సంపత్ ,రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు పాల్గొన్నారు.ఈ సమావేశంలో సంఘ అభివృద్ధి, కార్మికుల ఐక్యత కొరకు సంపత్ కు వరంగల్,ములుగు జిల్లాలకు ఇంచార్జి గా,మధు కు మహబూబాబాద్,కరీంనగర్ జిల్లాల ఇంచార్జిగా నియమించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మా పై నమ్మకంతో అదనంగా జిల్లాలను అప్పచెప్పినట్టుగా భాద్యత యుతంగా సంఘ నియామ నిబంధనలకు లోబడి నడచుకుంటామని తెలిపారు. అలాగే కార్మికుల అందుబాటులో ఉంటు సంఘ అభివృద్ధికి పాటుపడుతు కార్మిక హక్కుల సాధన కోసం మా వంతు కృషి చేస్తామని అన్నారు.మాపై నమ్మకం తో భాద్యతలు అప్పచెప్పిన సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న కు కార్మిక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్కంద మాత అలంకరణలో భ్రమరాంబికా దేవి అమ్మవారు



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్( 7 ): హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని కాకతీయ కాలం నాటి కొలువై ఉన్నశ్రీ మల్లికార్జున స్వామి దేవస్థాన లో గల ఉప దేవాలయమైన శ్రీ భ్రమ రాంబిక అమ్మవారి దేవాలయంలో శ్రీ భ్రమ రాంబిక అమ్మవారు ఐదవ రోజు స్కందమాత అలంకారములో భక్తులకు దర్శనమిచ్చారు. నిత్యాహ్నికము, నవవర్ణార్చన భావనోపనిషత్ పారాయణము, శ్రీ లలితా సహస్రనామార్చన చండీ హోమం, చండీ సప్తశతి పారాయణం, మహానైవెద్యము, నీరాజన మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు,ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ విక్రాంత్ వినాయక జోషి అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ పాతర్లపాటి నరేష్ శర్మ నందనం మధు శర్మ పాల్గొన్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, అక్టోబర్ 07, మేజర్ న్యూస్: ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి, మొత్తం 44 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి బ్యాంకు లింకేజ్ కింద రూ. 15 కోట్ల చెక్కును స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. ప్రజల





నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాలకు సంబంధిత తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని తప్పనిసరిగా ప్రతి సోమవారం నిర్వహించాలని, అందుకు సంబంధించి విస్తృత ప్రచారంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మండల స్థాయిలో ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలని, ఎల్ఆర్ఎస్ కు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను పూర్తి చేయాలని, మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేయాలని, అందుకు తగిన యాక్షన్ ప్లాన్ ను రూపొందించు కోవాలన్నారు. మీ-సేవా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, అధిక సంఖ్యలో వివిధ రకాల సర్టిఫికెట్ లను జారీ చేయాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 30 వరకు వచ్చిన పెండింగ్ ధరణి దరఖాస్తులను అక్టోబర్ 20 లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ ఆర్డీఓ కొమురయ్య, జెడ్పీ సిఈఓ సరిత, డిఆర్డిఓ వసంత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈఓ రాము, డిఏఓ రామారావు నాయక్, డిపిఓ స్వరూప, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్, డీడబ్ల్యూఓ జయంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 07, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలను అందించగా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు అందించిన వినతులను ఆయా శాఖల అధికారులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 79 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్ , డాక్టర్ కె నారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేయండి



**హనుమకొండ,వరంగల్ లోని సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ల పరిశీలన**

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 7 సూర్య: హన్మకొండ లోని బాలసముద్రం ట్రాన్స్ఫర్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తా నాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమ వారం గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని హను మకొండ లోని బాల సముద్రం, వరంగల్ పోతన నగర్ ప్రాంతాల్లో గల సెకండ్ (ద్వితీయ) ట్రా న్స్ఫర్ స్టేషన్ల ను బల్దియా కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆటోలు సేకరించి తీసుకువచ్చే చెత్త ఎంత సమయంలో ట్రాన్స్ఫర్ స్టేషన్ కి చేరుతుందని?ఇక్కడి నుండి రాంపూర్ డంప్ యార్డ్ కు చెత్త తరలింపుకు ఎంత సమయం పడు తుందని? అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాలసముద్రం వెహికిల్ షెడ్ లో గల సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో పెండింగులో ఉన్న అంతర్గత రోడ్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. పోతన నగర్ నుండి రాంపూర్ కు చెత్త తరలింపు వేగం గా జరిగేలా చూడాలని కమీషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏం హెచ్ ఓలు డా. రాజారెడ్డి,ఎంహెచ్ఓ డా. రాజేష్,డి ఈ సారంగం,ఏఈ సంతోష్, శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు లేవు

### జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కో - ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్



ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 7 (మేజర్ న్యూస్): రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక అర్హత బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు లేవని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ దుయ్యబట్టారు. లక్ష రూపాయల రుణమాఫీ కోసం ముక్కి మూలిగిన బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎనిమిది నెలల్లో రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదం అని అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిసాన్ కాంగ్రెస్ నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు గత పది సంవత్సరాల నుండి అధికారంలో ఉండి రుణమాఫీ చేయలేకపోయాయి అని కాంగ్రెస్ పార్టీ మాత్రం ఎనిమిది నెలలోనే రెండు లక్షల రుణమాఫీ చేసి చూపించింది అని, కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత బిఆర్ఎస్, బీజేపీకి లేవని అన్నారు. పదేండ్ల పాలనలో రైతులకు బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు పంట రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. లక్ష రూపాయల రుణమాఫీ కోసం పదేండ్లు ముక్కీ, మూలిగిన బిఆర్ఎస్ పార్టీ ఎనిమిది నెలల్లోనే రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. నిజంగా బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ గురించి విమర్శించరు అని, కేంద్రంలో వరుసగా మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ ఇంతవరకు రైతులకు ఎందుకు పంట రుణమాఫీ చేయట్లేదో బీజేపీ నాయకులు చెప్పాలని



అన్నారు. నాలుగు నెలలకు ఒకసారి పీఎం కిసాన్ పథకం ద్వారా 2000 రూపాయలు ఇచ్చి దాన్ని పెద్ద గొప్పగా చెప్పుకుంటున్న బీజేపీ నాయకులు గత పదిహేను యేండ్ల క్రితమే మన్మోహన్ హయాంలోనే దేశంలోని రైతులకు అందరికీ ఏక కాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ చేసిన ఘనత ఉందని గుర్తుంచుకోవాలని అన్నారు. కార్పొరేట్ రంగాన్ని పెంచి పోషిస్తూ అంబానీ, అదానీ లాంటి వారికి దేశాన్ని దోచిపెడుతూ 14 లక్షల కోట్ల ప్రభుత్వ బకాయిలను మాఫీ చేసి మరొక సారి అంబానీ, అదాని లాంటి వారికి అండగా నిలిచిన బీజేపీ ప్రభుత్వం రైతులకు ఎందుకు పంట రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు మొండి చేయి చూపిన వైనం బీజేపీ పార్టీది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ రైతులకు ఆనాడు వైఎస్ఆర్ ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిన, నేడు రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీకి మాత్రమే చెల్లిందని అన్నారు. బీజేపీ పార్టీ కావాలని నల్ల చట్టాలు తెచ్చి రెండు నెలలు డిల్లీలో రైతులను ఎంత క్షోభ పెట్టిందో ప్రతి ఒక్కరికీ తెలుసని, వీలు అయితే రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సహాయం చేయండి అంతే కానీ సహాయం చేసే కాంగ్రెస్ పార్టీని అంటే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గత పదేండ్లు అధికారంలో ఉండి అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు కూడా కనీస నష్ట పరిహారం కూడా చెల్లించని వారు నేడు రైతుల గురించి రాస్తారోకోలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ధరణి పేరుతో అక్రమంగా భూముల్ని లాక్కుని, భూ నిర్వాసితులకు కనీస నష్ట పరిహారం కూడా ఇవ్వని బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోగానే రైతుల కోసం పోరాడుతున్నట్లు మొసలి కన్నీరు కార్చడం సరికాదని అన్నారు. ఇప్పటికీ అయిన కాంగ్రెస్ పార్టీ మీద కావాలని విమర్శలు చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజల కష్టాల్లో నిలబడాలని సూచించారు. కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత అక్రమ ఆస్తులు ఎలా కూడబెట్టాలో ఆలోచించారు తప్ప ఏనాడూ రైతుల గురించి ఆలోచించిన పాపాన పోలేదని అన్నారు. రైతులకు అందరికీ తెలుసు బిఆర్ఎస్ హయాంలో పండించిన పంటను అమ్ముకోలేని పరిస్థితి ఉండేదని, తరుగు పేరుతో పేద రైతు నడ్డి విరిచిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ, తరుగు లేకుండా ప్రతి రైతు శ్రమను గౌరవించిందని అన్నారు. పోడు భూముల రైతుల పేర్లను పోడు భూముల హక్కు పత్రాలను తొలగించి అటవీ అధికారులతో పోడు రైతుల మీద అక్రమ కేసులు బనాయించిన బిఆర్ఎస్ పార్టీకి ఎదురొడ్డి నిలిచింది మంత్రి సీతక్క అని అన్నారు. సీతక్క పోరాట ఫలమే పోడు భూములకు పట్టాలు ఇస్తానని అసెంబ్లీ సాక్షిగా కెసిఆర్ చెప్పి మాట నిలుపుకోలేదని అన్నారు. ఇప్పటికే అయిన దొంగ ధర్నాలు కాకుండా నిజంగా రైతులకు అండగా నిలబడండి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూనేటి శ్యామ్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటి రామకృష్ణా రెడ్డి, ములుగు జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ఎస్.సి.సెల్ మండల అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, సీనియర్ నాయకులు బాదం ప్రవీణ్, రాంరెడ్డి, షరుపొద్దీన్, షకీల్, గుంటోజు శంకర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చక్రపు రాజు, మండల యువజన సంఘం అధ్యక్షులు కుక్కల నాగరాజు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, గోవిందరావుపేట బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి, అబ్బాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గుండ బిక్షపతి, బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లుట్ల రాజన్న, మాజీ సర్పంచ్ జంజిరాల దేవయ్య, అశోక్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

- బతుకమ్మ, దసరా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- కుల సంఘాల నాయకులతో సమావేశమైన ఎంపిడిఓ, ఎమ్మార్వో, సీఐ

- ప్రజలు అధికారులకు సహకరించాలి: ఎంపీడీవో గుండె బాబు

కమలాపూర్ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో కుల సంఘాల నాయకులతో,





గ్రామ పెద్దలతో ఎంపీడీవో గుండె బాబు, ఎమ్మార్వో సురేష్, సీఐ హరికృష్ణ సోమవారం సమావేశం అయ్యారు. గ్రామంలో సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం బతుకమ్మ ఆడే పెద్ద చెరువు స్థలాన్ని పరిశీలించారు. బతుకమ్మ ఆడే పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలని,మహిళలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి,మాజీ సర్పంచ్ సమ్మయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేదరికం ఎక్కడ ఉంటే అక్కడ నేను ఉంటా - పుల్ల శ్రీనివాస్

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పుల్ల శ్రీనివాస్ ( బుల్లెట్)

కమలాపూర్ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ నగర్ కి చెందిన ఎల్తూరి పోచయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. పోచయ్య సతీమణి ఇటీవల 20 రోజుల క్రితం మృతి చెందారు. ఆ కుటుంబం తల్లి మృతి చెందిన విషాదం నుండి తేరుకోకముందే తండ్రి పోచయ్య మరణం తో ఆ కుటుంబం చతికిలపడింది. విషయం తెలుసుకున్న తెలంగాణ రాజ్యాధికార ఐక్య సమితి అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ ( బుల్లెట్ ) వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోచయ్య కుటుంబ సభ్యులకు తన వంతు గా 5000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జాతిలో పేదరికం ఎక్కడ ఉంటే అక్కడ నేను ఉంటానని అన్నారు. తన జాతిలో పేదరిక నిర్మూలనే తన ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అలాగే చదవాలని ఉన్న పేదరికం అడ్డువస్తుందన్న వారికి అండగా నిలిచేందుకు భవిష్యత్తు కార్యాచరణతో ముందుకు వస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శనిగరపు పవన్, ఉపాధ్యక్షులు ఒక్కుల సునీల్, సభ్యులు కొయ్యడ సునీల్, మాట్ల శ్రీధర్, పుల్ల శ్రీకాంత్, జన్ను రమేష్, ఎల్తూరి రవీందర్, ఎల్తూరి కుమార్, దుప్పటి సురేష్, పుల్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఆర్.డి.ఏ కొత్త నిబంధనలతో

# ఎల్ఐసి ఏజెంట్లకు అన్యాయం



### ఏజెంట్లకు న్యాయం చేయాలంటూ ఎస్.బి.ఎం కు వినతిపత్రం

### లియాఫీ యూనియన్ నాయకులు రాజ శ్రీనివాసరావు

ఆత్మకూర్ అక్టోబర్ 07, (సూర్య న్యూస్): ఐ.ఆర్.డి.ఏ అక్టోబర్ ఒకటి నుండి విధించిన కొత్త నిబంధనల వల్ల ఎల్ఐసి ఏజెంట్ల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని లియాఫీ 1964 యూనియన్ నాయకులు పబ్బా రాజ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వరంగల్ డిస్టిక్ బ్రాంచ్ లియాఫీ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో కొత్త పాలసీల కనీస బీమాలక్ష రూపాయల తగ్గించి రెండు లక్షలకు పరిమితి విధించడం, ఏజెంట్లకు మొదటి ప్రీమియం కమిషన్ తగ్గించడం, తదితర అంశాల పట్ల సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదవారికి పాలసీ కట్టుకునే పరిస్థితి లేకుండా కొత్త నిబంధనలు సూచిస్తున్నాయని దీంతో పేదవారు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అదేవిధంగా ఏజెంట్ల కమిషన్ తగ్గించడం పట్ల ఏజెంట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నేటి ఆధునిక ప్రపంచంలో నిత్యవసర ధరలు ఆకాశం అంటుతున్న నేపథ్యంలో ఏజెంట్ల కమిషన్ పెంచాల్సింది పోయి తగ్గించడం పట్ల ఎల్ఐసి ఏజెంట్లు మండిపడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఐఆర్డిఏ ఇచ్చిన మార్గదర్శకాలను వెనక్కి తీసుకొని పాత నిబంధనలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఐఆర్డీఏను ,కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఏజెంట్లు ఆందోళన కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇ.రవీందర్ రావు, వీరస్వామి ,సురేందర్, బిక్షపతి, సదానందం ,రవీందర్ పాలసీదారులు తదితరులు పాల్గొన్నారు.

# 20 రూపాయలతో రెండు లక్షల ప్రమాద బీమా

### ఖాతాదారులు బ్యాంకు సేవలు వినియోగించుకోవాలి

### తీసుకున్న లోన్లు సకాలంలో రెన్యువల్ చేయాలి

### ఫైనాన్స్ లిటరసీ కౌన్సిలర్ జిల్లా కోఆర్డినేటర్ టి.భాస్కర్

గీసుగొండ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని నందనాయక్ తండా గ్రామంలో యూనియన్ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం బ్యాంకు మేనేజర్ సర్వేశం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫైనాన్స్ లిటరసీ కౌన్సిలర్ జిల్లా కోఆర్డినేటర్ టి.భాస్కర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సాంఘిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకంలో పథకంలో 19 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలు లోపు ఉన్నవారు 436 చెల్లించాలని ఒకవేళ వారు సహజమరణం పొందితే 2 లక్ష రూపాయలు నామినికి వర్తిస్తాయని అన్నారు. ప్రధానమంత్రి జీవన్ సురక్ష పథకంలో 19 నుంచి 70 సంవత్సరాలు లోపు వున్నవారు సంవత్సరానికి 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదవశాత్తూ మరణిస్తే నామినికి రెండు లక్షల రూపాయలు వర్తిస్తాయన్నారు.బ్యాంకు ఖాతాలను రన్నింగ్ లో ఉంచుకోవాలని, ఆడపిల్లలకు జీవన సుకన్య పథకం లో చేరితే ఎక్కువ వడ్డీ పొందుతారని, బ్యాంకులో తీసుకున్న లోన్లు సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో భాదావత్ రవీందర్,గోల్ అప్రైజర్ టీ.బ్రహ్మాచారి, మండల ఫైనాన్స్ కోఆర్డినేటర్ శ్రీకాంత్,మౌనిక,బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## రైతులందరికి ప్రభుత్వం రుణమాఫీ చేయాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి

రఘునాథపల్లి అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య:-కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సిపిఐ మండల కౌన్సిల్ సభ్యుడు గందె వెంకటేశ్వర్లు అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిదంగా రేషన్ కార్డులు లేని నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు.జిల్లాలో చెరువు శిఖం భూములు అన్యాక్రాంతం కాకుండా ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసి చెరువులను పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదేవి ధంగా సిపిఐ పార్టీని గ్రామ గ్రామాన విస్తరించె విదంగా కార్యాచరణ సిద్ధం చేయాల న్నారు.రాష్ట్రంలో నెలకొన్న సమస్యల పట్ల సిపిఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కూర్చపల్లి గ్రామానికి చెందిన సాధం అశోక్ సిహెచ్ రాజారెడ్డి సమక్షంలో సిపిఐ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి, మడికంటి సోమయ్య,తుడి రేణుబాబు, జెనిగల ఆంజనేయులు, ముప్పిడి ఎల్లయ్య,చాడ ఎల్లయ్య,గొరిగ సోమయ్య,పండుగ మల్లేశం,బాల్నే ఉదయ్,శాగ రేణుక, సురుగు రమేష్,కూరాకుల రాంనర్సయ్య,వెంకన్న,యాదయ్య,పసుల దానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్సీపేట శ్రీ దుర్గాదేవి కమిటీ ఆధ్వర్యంలో భజన పోటీలు



మొగుళ్ల పల్లి అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య ): మండలం లోని ఇస్సి పేట గ్రామంలో ప్రతిష్టించిన శ్రీ దుర్గా దేవి కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాల భజన పోటీలు నిర్వహించడం జరుగుతుందని దుర్గామాత కమిటీ అధ్యక్షుడు పెండ్లి కొమురయ్య అన్నారు. సోమవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి ని ప్రతిష్టించడం ఆనవాయితీగా మారిందన్నారు , ప్రతి ఏడాది దుర్గాదేవి ముందు సంస్కృతి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా వరంగల్,కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో భజన భక్త పరులు కోసం పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం మంగళవారం పోటీలు ప్రారంభమైతాయని తెలిపారు. పోటీలో ప్రథమ బహుమతి 5016లు, ద్వితీయ బహుమతి 3016, తృతీయ బహుమతి 2016, ఉత్తమ గాయకుడు 1016 ఉత్తమ డోలిస్టుకు 1016రూపాయలు బహు మతి గా అందించడం జరుగుతుందన్నారు. కావున భజన మండలి సభ్యులు గ్రహించి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి, బహుమతులు పొందాలని పేర్కొన్నారు. దుర్గామాత కమిటీ ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించబడుతుం దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్సి పే ట గ్రామ ప్రజలతోపాటు, భజన మండలి సభ్యులు, కమిటీ కుటుంబ సభ్యు లు, ప్రజా ప్రతినిధులు, పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ అధ్యక్షుడు పెండ్లి కొమురయ్య తెలిపారు. ఆయన వెంట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వేస్ట్ టు బెస్ట్

**చేపల వ్యర్థాలతో సేంద్రియ ఎరువుల తయారీ**


**మత్స్యకార కుటుంబాలకు ఆదాయ మార్గం**

**విజయవంతమైన మహిళా మత్స్య సొసైటీ ప్రయోగం**

**తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఫిట్టల రవీందర్**



గీసుగొండ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య) చేపల వ్యర్థాలతో సేంద్రియ ఎరువును తయారు చేయడంలో గొర్రెకుంటకు చెందిన మహిళ మత్స్య సొసైటీ ప్రయత్నం మంచి ఫలితాలనిస్తున్నట్లు తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు.గీసుగొండ మండలం గొర్రెకుంట గ్రామంలో సోమవారం ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు పి మాధవరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గొర్రెకుంట మహిళా మత్స్యకార సహకార సంఘం ప్రయోగాత్మకంగా చేపట్టిన చేపల వ్యర్థాల నుండి సేంద్రియ ఎరువులు, పురుగు మందుల తయారీ ప్రక్రియ సంబంధించిన ఫలితాలను సంస్థ ప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ , సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ మాట్లాడుతూ చేపల వ్యర్థాలతో సేంద్రియ ఎరువులు, పురుగుమందులు, పౌష్టికాహార పౌడర్ ఉత్పత్తి చేసే ప్రయోగాన్ని





గొర్రెకుంటకు చెందిన ప్రాథమిక మహిళ మత్స్య సహకార సంఘం నిర్వహించడం దేశంలో ఇదే ప్రథమమని అన్నారు.మూడు కిలోల చేపల వ్యర్థాలతో ఒక లీటర్ రసాయన ఎరువులు తయారు చేయొచ్చని, ఒక లీటరు రసాయన ఎరువు 1000 రూపాయల వరకు ఉంటుందని అన్నారు.కేంద్రప్రభుత్వం ఇలాంటి వాటికి ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా మత్స్య సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ప్రాజెక్టు కొ- ఆర్డినేటర్ వినోద్ కుమార్ ,ప్రాథమిక మత్స్య సహకార సంఘం ప్రతినిధులు, గొర్రెకుంట మహిళా మత్స్య సహకార సంఘం అధ్యక్షురాలు కందుల కళావతి, కందుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా తిరుపతి

హసన్ పర్తి, అక్టోబర్ 07, మేజర్ న్యూస్: ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా హసన్పర్తి మండలం అనసాగర్ గ్రామానికి చెందిన తంగేళ్లపల్లి తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్లుగా గౌరీ రాజిరెడ్డి, జయగిరి గ్రామానికి చెందిన పల్లె దయాకర్, సీతంపేట గ్రామానికి చెందిన జాడి రాజీవ్ గాంధీ నియమితులయ్యారు. 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తిస్తూ వైస్ చైర్మన్ గా నియమించింది. ఈ సందర్భంగా తన నియమకానికి సహకరించిన వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు , లీగల్ సెల్ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్ రామ్ నరసింహారెడ్డి, తోకల లక్ష్మారెడ్డి, హసన్ పర్తి మండలాధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి , నా తోటి కాంగ్రెస్ కార్యకర్తలు నియమాకానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ముఖ్య నాయకులు ఎమ్మెల్యే నాగరాజును కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారికి ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.




# అన్నదానం మహాదానం

**ములుగు మాజీ ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 7 (మేజర్ న్యూస్): అన్నదానం మహా దానం అని ములుగు మాజీ ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా సోమవారం ఐదవ రోజు లలిత త్రిపుర సుందరిదేవి అవతారంలో అమ్మవారికి ఆకుపచ్చని వస్త్రాలతో అలంకరణ చేశారు. అనంతరం ములుగు మాజీ ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ల కుమారుడు జశ్వంత్ జన్మదినం సందర్భంగా చండీయాగంలో పాల్గొని పూజలు నీర్వహించారు. అలాగే మహా అన్నదాన కార్యక్రమంను నిర్వహించి భక్తులకు వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో భాగస్వామ్యం అవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి దీవెనలు ములుగు జిల్లా ప్రజలపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు. వారితో పాటు కమిటీ గౌరవ అధ్యక్షులు బండారి మోహన్ కుమార్ అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, కమిటీ సభ్యులు గట్ల సత్యనారాయణ, దొంతి రెడ్డి వాసుదేవా రెడ్డి, కొత్త సురేందర్, గట్ల శ్రీనివాస్ రెడ్డి ఆవుల ప్రశాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అన్నపురెడ్డి



ప్రమోద్ రెడ్డి, కుమార్ జక్కుల సాంబయ్య, నిరంజన్ జేస్వంత్ మహిళ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి సభ్యుడి అకాల మృతి



గణపురం అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: ధర్మారావుపేట ఉమా మహేశ్వర సేవ సమితి సభ్యుడు గాజ రమేష్ సోమవారం అకాల మృతి చెందారు. రెండు రోజుల క్రితం అనారోగ్యంతో హనుమకొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లిన ఆయన చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి భార్య సుమలత ఓ కుమారుడు కూతురు ఉన్నారు. రమేష్ అకాల మృతికి ఉమా మహేశ్వర సేవా సమితి ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది. ధర్మరావుపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.



## దేవి శరన్నవరాత్రుల సందర్భంగా వైద్య శిబిరం

గణపురం అక్టోబర్ 07 మేజర్ న్యూస్ సూర్య: దేవి శరన్న వరాత్రులను పురస్కరించుకొని ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండప ఆవరణలోచక్రవర్తి హాస్పిటల్స్ హనుమకొండ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరా న్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి డాక్టర్ సింధు భార్గవి డాక్టర్ చైతన్య హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు . ఈ శిబిరంలో 300 మందికి పరీక్షలు నిర్వహించి ఊచిత మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజంగ్ డైరెక్టర్ డాక్టర్ తరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గణపురం పట్టణ ప్రజలకు చక్రవర్తి హాస్పిటల్ లో ఉచిత ఓపి 50 శాతం పరీక్షల పై రాయితీ ఇస్తామని అన్నారు. అనంతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వైద్యుల బృందాన్ని ఘనంగా సన్మానించారు.

# చెరువును పూడుస్తున్నారా




## దసరా ఉత్సవాల మాటున చెరువును పూడ్చిన వైనం

## పార్టీలు మారినా ఆగని చెరువు శిఖం కబ్జాలు

## అప్పుడు టీఆరెఎస్ ఇప్పుడు కాంగ్రెస్ లోనూ వాళ్లదే హవా

## చక్రం తిప్పుతున్న మాజీ కార్పొరేటర్ 'భయ్యా'

వరంగల్ ప్రతినిది అక్టోబర్ 7 సూర్య న్యూస్:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎఫ్.టి.ఎల్ లో దశాబ్దాల కాలంగా నిర్మించి నిర్వహిస్తున్న ఇండ్లు బహుళ అంతస్తులను తొలగిస్తుంటే కొన్ని జిల్లా కేంద్రాలలో చెరువును పూడుస్తూ అక్రమ కబ్జాలకు పాల్పడుతున్నారు. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో హైడ్రా పేరుతో ప్రత్యేక అధికారులను నిర్మించి అక్రమ కట్టడాలను తొలగిస్తూ భూకబ్జాదారుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గ 21 22 డివిజన్ కాశిబుగ్గ ప్రాంతాలలో దసరా ఉత్సవాల పేరుతో ఎకరాల విస్తీర్ణంలో మట్టి పూడ్చి చదును చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను చట్టబద్ధత చేసి చెరువు శిఖం కాపాడే ప్రయత్నం చేస్తుంది. వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు ఓ మాజీ కార్పొరేటర్ 'భయ్యా' ఆధ్వర్యంలో అధికారుల సహాయంతో చట్ట బద్ధంగా చిన్న వడ్డేపల్లి చెరువును పూడుస్తున్నారు.

### దసరా ఉత్సవాల పేరుతో..

కాశీబుగ్గ ప్రాంతంలోని రెండు మూడు డివిజన్ ప్రజలకు బతుకమ్మ ఆట పాటలకు, గణపతి నవరాత్రులకు ఉన్న ఏకైక చెరువు చిన్నవడ్డే పల్లి చేరువు. గత 10 ఏళ్లుగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న నాయకులు భూకబ్జాదాలతో కలిసి చెరువు శిఖం మట్టిపోసి ప్లాట్లు చేసి అమ్ముకున్నారు. అదే నాయకులు తిరిగి కాంగ్రెస్ అధికారం వచ్చాక పార్టీ మారి ప్రస్తుతం దసరా ఉత్సవాల పేరుతో మరికొంత భాగంలో మట్టి పోసి చదును చేయడం నగరంలో చర్చ నీయంశంగా మారింది. అప్పుడు అధికార కార్పొరేటర్లు ఇప్పుడు మాజీ కార్పొరేటర్లు



మొత్తానికి చిన్న వడ్డెపల్లి చెరువు అధికారుల సాక్షిగా పూడ్చడం స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దసరా ఉత్సవాలు రావణ వధ పేరుతో అధికారులతో కలిసి చెరువు శిఖం చదును చేసి ఆ తర్వాత విక్రయించడం పరిపాటిగా మారుతుందని స్థానిక ప్రజలు బహటంగానే చర్చించుకుంటున్నారు.

### అధికారుల తీరుపై ఆగ్రహం..

చెరువు శిఖం స్థలాలు, నాళాలను కాపాడాల్సిన అధికారులే కబ్జాదారులు ప్రజాప్రతినిధులకు వత్తాసు పలకడం సిగ్గుచేటని కాశిబుగ్గ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చిన్న వడ్డేపల్లి చెరువు సగానికి పైగా కబ్జాకు గురైందని ఇప్పుడు కొత్తగా దసరా ఉత్సవాల పేరుతో కొంత భాగం అధికారికంగా మట్టి బోసి కబ్జాకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, రెవెన్యూ ఇరిగేషన్, స్థానిక మంత్రి చొరవ తీసుకొని చిన్న వడ్డెపల్లి చెరువును రక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమ్మ సూసమ్మకు ఘన నివాళ్లు

పరకాల అక్టోబర్ 07, మేజర్ న్యూస్: పరకాలలోని సిఎస్ఐ మిషన్ హై స్కూల్ మాజీ హెడ్మాస్టర్ కేజే థామస్ సతీమణి అమ్మ సూసమ్మ కు సోమవారం కాంగ్రెస్ నాయకులు బొచ్చు అనంతరావు ఆధ్వర్యంలో ఘన నివాళ్లు అర్పించారు. అమ్మ సూసమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి





ఘటించారు.ఈ సందర్భంగా బొచ్చు అనంతరావు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బతుకమ్మ ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్



గీసుగొండ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ మహానగర పాలకసంస్థ 16వ డివిజన్ పరిధిలోని కట్టమల్లన్న ఆలయం వద్ద గరీబ్ నగర్,జాన్ పాక,కీర్తి నగర్,హౌసింగ్ బోర్డు,లేబర్ కాలనీ,గాంధీనగర్, మహిళలు బతుకమ్మ ఆడే ఆట స్థలంను మున్సిపల్ జెసిబి,డోజర్ లతో మున్సిపల్ సిబ్బంది చేత స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్ శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో కీర్తినగర్ బీ.ఆర్.యస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గోరుకంటి.లక్ష్మణ్ రావు,ప్రధాన కార్యదర్శి మెండు.కమలాకర్, ఎండి ఆరిఫ్,గాడ్దుల.రాజు, చల్లా.కుమార్ మున్సిపల్ జవాన్ రాజేష్,మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒకే గ్రామం నుంచి

# ఇద్దరికీ ఎంబీబీయస్ సీట్లు

## అభినందించిన న్యూరో సర్జన్ బోడకుంట్ల ప్రభాకర్



గీసుగొండ అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల విడుదల చేసిన నీట్ పరీక్షలో ఒకే గ్రామానికీ చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్లు సాధించారు. మచ్చాపూర్ గ్రామానికీ చెందిన బోడకుంట్ల నవీన్ కు రాష్ట్ర స్థాయిలో 3331ర్యాంకు సాధించగా వికారాబాద్ గవర్నమెంట్ కాలేజీ లో సీటు లభించింది.అదే విధంగా ఇదే గ్రామానికీ చెందిన నమిడ్ల సుష్మా స్వరాజ్ స్టేట్ ర్యాంక్ 7067 సాధించగ నారాయణపేట్ ప్రభుత్వ కాలేజ్ లో సీటు లభించింది. ప్రముఖ న్యూరో సర్జన్ బోడ కుంట్ల ప్రభాకర్,మాజీ సర్పంచ్ ప్రకాష్ ,గ్రామస్థులు నాగరాజు, రవికుమార్ ,రమేష్ ,రాజలింగం ,రవీందర్,ప్రవీణ్,మహేందర్, శ్రీనివాసులు, పెద్దిరాజు, శ్రీకాంత్, విజయ్, లవకుమార్ తదితరులు విద్యార్థులను అభినందించారు.



## శతాధిక వృద్ధురాలు గోవిందమ్మ మృతి



ఇనుగుర్తి, అక్టోబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని కనికచర్ల గోవిందమ్మ (100) అనే వ ృద్ధురాలు సోమవారం అనారోగ్యంతో తుది శ్వాసను విడిచారు.నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి సగటు జీవితం 70 సంవత్సరాలకు పడిపోయింది.ఈ తరుణంలో గోవిందమ్మ శతాధిక సంవత్సరాలు పూర్తి చేసుకొని సోమవారం ఉదయం తన తుది శ్వాసను విడిచారు.మ ృతదేహానికి అదే రోజు అంత్యక్రియలు నిర్వహించారు.

## ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన అభిమానులు



పెద్ద వంగర అక్టోబర్ 07సూర్య మేజర్ న్యూస్ పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈదురు సత్యనారాయణ గాదె యాకయ్య గత 20 సంవత్సరాలుగా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తూ నిత్యం అందరితో ఉంటున్నారు. ప్రమాదవశాత్తు గాయపడిన ఝాన్సీ రెడ్డిని ఈరోజు హాస్పిటల్ కి వెళ్లి కలవడం జరిగింది

# నేడు మహబూబాబాద్ ఏబి ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా

### -కే జగదీష్ సి.ఐ తొర్రూర్

తొర్రూర్ అక్టోబర్ 07మేజర్ న్యూస్ (సూర్య)తొర్రూరు ప్రాంతనిరుద్యోగ యువతీ యువకులకుఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనిపోలీస్ హెడ్ క్వార్టర్స్ కి వెళ్లేదారిలో ఉన్న ఏ బి ఫంక్షన్ హాల్ నందు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ఆధ్వర్యంలో తేదీ 8-10-2024 రోజున మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తొర్రూర్ పట్టణ సీఐ కే జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 40 కి పైగా వివిధ కార్పొరేట్ కంపెనీలు పాల్గొంటాయని, 2 వేల ఉద్యోగాల ఎంపిక నియామక ప్రక్రియ ఉంటుందని అన్నారు. అంతే కాకుండా ఈ ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన యువతీ యువకులు అర్హులని పైన తెలిపిన క్యూ ఆర్ కోడ్ ద్వారా ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆసక్తి గల అభ్యర్థులను కోరారు. ఈ జాబ్ మేళా ఉదయం 9 గంటల వరకే వారి యొక్క సర్టిఫికెట్లతో ఫంక్షన్ హాల్ కు హాజరై ఈ



అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు మండల నిరుద్యోగ యువతీ యువకులను వారు కోరారు. ఈ ఉద్యోగాలలో ఎంపికైన వారికి 12 వేల రూపాయల ప్రారంభ కనీస వేతనంతో ఉపాధి పొందవచ్చు అని కూడ తెలిపారు.

# కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది





### -శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 06, మేజర్ న్యూస్ (సూర్య):-గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మ ృతి చెందిన టీపీసీసీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చుక్కల ఉదయ్ చందర్ చిత్రపటానికి సోమవారం శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పూలమాల వేసి నివాళులర్పించిన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాకు అత్యంత ఆప్తులు సోదరసమానులు గత 20 సంవత్సరాల నుండి మహబూబాబాద్ ఎప్పుడూ వచ్చిన అన్ని కార్యక్రమలో సహాయ సహకారాలు అందించినా చుక్కల ఉదయ్ అన్న చనిపోవడం జీరించుకోలేక పోతున్నని, వారి కుటుంబానికి అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు ఘణపురపు అంజయ్య కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డిగూడూరు మండల పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి,మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యకులు యాదవ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి ఆరేంద్ర వెంకటేశ్వర్లు, టీపీసీసీ స్టేట్ సెల్ కోర్డినేటర్ వెంకట్ నాయక్, టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోర్డినేటర్ పిన్నాల రాందాసు, డీసీసీ ప్రధాన కార్యదర్శి, బెల్లం కొండ శ్రీనివాస్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాలీల్, ఎస్టి సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్, టౌన్ ప్రధాన కార్యదర్శి, బొల్లు రోజా 12 వార్డ్ నాయకులు ఆవుల సతీష్, గౌనె శ్యామ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సమస్యలు నమోదు చేసుకోండి-ఏడిఈ మచ్చ ఐలయ్య

కేసముద్రం,అక్టోబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల విద్యుత్ సరఫరా కు సంబంధించి ఫ్యూజ్ ఆఫ్ కాల్ ,విద్యుత్ సమస్యల ను ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబర్ 9491075114 కు ఫోన్ లో ఫిర్యాదు చేసి, నమోదు చేసుకోవాలని విద్యుత్ శాఖ ఏడిఈ మచ్చ ఐలయ్య సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు.దీనికి సంబంధించిన రిజిస్టర్ ను విద్యుత్ కార్యాలయంలో పొందుపరిచినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కేవలం రూ.938 లకు అందజేసే బీపీఎల్ మీటర్లు అక్టోబర్ 31వ తారీఖు వరకు పొడిగించిన కారణంగా మీటర్లు లేని వారు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని గ ృహజ్యోతి స్కీమ్ లో అర్హులు కావాలని విద్యుత్ శాఖ ఏడిఈ మచ్చ ఐలయ్య కోరారు.



# టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను నమోదు చేయించుకోండి

## -టిఎస్ యూటిఎఫ్




డోర్నకల్ అక్టోబర్ 07: మేజర్ న్యూస్ (సూర్య)టీచర్ ఎమ్మెల్సీ ఓట్లను నమోదు చేసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్,ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ పిలుపునిచ్చారు.సోమవారం డోర్నకల్ మండల కేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ ఓటర్ల సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ నల్గొండ,ఖమ్మం,వరంగల్ ఎమ్మెల్సీ స్థానంకు గాను ఎమ్మెల్సీ ఓటర్ నమోదు షెడ్యూల్ రిలీజ్ చేయడం జరిగిందన్నారు.నవంబర్6 వరకు కోత్త ఓటర్ల నమోదు ప్రక్రియ మొదలవుతుందన్నారు.అదే నెల 23న తుది జాబితా ప్రకటించడం జరుగుతుందన్నారు.ఓటరు జాబితా పై అభ్యంతరాలను డిసెంబర్ తొమ్మిది వరకు కొనసాగుతుందన్నారు.పూర్తి జాబితా డిసెంబర్ 30న విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి చివరలో గాని ఫిబ్రవరి మొదటి వారంలో గాని జరిగే అవకాశం ఉందని తెలిపారు.అందువల్ల యుటిఎఫ్ కార్యకర్తలు , నాయకులు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా నమోదు చేయించుకోవాలని వారు పిలుపునిచ్చారు సంబంధిత మండలాల ఇన్చార్జ్ నియామకం జరుగుతుందని పేర్కొన్నారు ఓటర్ నమోదులో ఏ సమస్యలు తలెత్తిన సమాచారం ఇవ్వడానికి పరిష్కరించడానికి డోర్నకల్ మండలంలో కన్వీనర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు తమ ఓటును నమోదు చేసుకొని తిరిగి మన ఎమ్మెల్సీ స్థానాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు.రానున్న రోజుల్లో జరగబోయే పోరాటాలకు మన ఎమ్మెల్సీ స్థానం కీలకం కాబోతుందని అందువల్ల కేజీబీవీ,వివిధ గురుకులాల సమస్యలతో పాటు మోడల్ స్కూల్ సమస్యలను పరిష్కరించడంలో మన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చొరవ ఎంతో ఉందన్నారు.అదేవిధంగా బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు మన యూటీఎఫ్ గా పోరాటాలు చేసిన చరిత్ర మనదన్నారు.మన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మన సమస్యలపై గత ప్రభుత్వంలోనూ ఇప్పటి ప్రభుత్వంలోనూ ప్రశ్నించే గొంతుకగా ప్రశ్నించి ఎన్నో సమస్యలు పరిష్కరించడంలో కీలక భూమికపోషించారన్నారు.అందువల్ల రానున్న ఎన్నికల్లోమన సంఘంగా ఎవరు పోటీ చేసిన మనం గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మరిపెడ మండల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ కాసుమారెడ్డి,గార్ల మండలం ఇంచార్జ్ దేవేందర్ రెడ్డి,ఏడియట్ స్కూల్ ఇన్చార్జ్ రంగారెడ్డి,రాములు,సాహెబ్ అలీ,సోమనబోయిన,శ్రీను, మాధవరావు,అమీన్, వెంకన్న,రామకృష,అమీనా, సీతారామారావు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండించాలని కోరుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో భారీ నిరసన..










**-తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన**

**-ప్రపంచ శాంతి కోసం కృషి చేద్దాం.నిరసన**

**ఆందోళనలో వాపక్ష పార్టీల నేతలు అజయ్ సారధి రెడ్డి,లింగ్య నాయక్,సమ్మెట రాజమౌళి గుజ్జు దేవేందర్**

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 07, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సిపిఐ సిపిఎం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ భారీ నిరసన ఆందోళన నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి హెచ్ లింగ్యనాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శిజగ్గన్న, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత గుజ్జు దేవేందర్ లు మాట్లాడుతూ పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడిని వెంటనే ఆపాలన్నారు నేటికీ సంవత్సరం నుండి భీకర దాడులు ఆలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తుందన్నారు ఈ దాడుల వల్ల లక్షలాదిమంది చిన్నారులు మహిళలు విద్యార్థులు. మరణిస్తున్నాన్నారు, అమెరికా కను సన్నల్లో ప్రపంచంలో ఈ యుద్ధాలు నడుస్తున్నాయన్నారు, ఒక దేశం పై ఒక దేశం దాడులు చేసుకునే సంప్రదాయాలు పోవాలన్నారు, ప్రపంచ శాంతి కోసం అన్దేశాలు పాటుపడాలన్నారు, ఐక్యరాజ్యసమితి యుద్ధాలు నివారణకు తగిన బాధ్యతతో పనిచేయాలన్నారు, సామ్రాజ్య దేశాల పుత్రాల వల్ల లక్షలాదిమంది ప్రజలు బలైపోతున్నారన్నారు, ఈ దేశాల యుద్ధాల వల్ల రానున్న కాలంలో ప్రపంచంలో ఈ సంస్కృతి అన్ని దేశాలకు వెళ్లి వినాశానికి కారణం అవుతుందన్నారు, భారతదేశంలో కూడా కొన్ని రాష్ట్రాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇలాంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే వేరే దేశాల పరిస్థితిలో మన దేశానికి వచ్చే ప్రమాదం ఉందని భారతదేశం గొప్ప లౌకిక దేశమని దీనిని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ సామ పాపయ్య బిళ్ళ కుంటి సూర్యం శివారపు శ్రీధర్ బానోతు వెంకన్న చింతకుంట్ల వెంకన్న పర్వత కోటేష్ ఎండి జబ్బార్ ,దాసు రమేష్ మా లోతు రవీందర్ ఎండి మహమూద్, కల్పన నాగరాజు సూర్నిపాక అశ్విని మునిత పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలి

## - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న



దంతాలపల్లి:అక్టోబర్07(సూర్య మేజర్ న్యూస్):సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో దంతాలపల్లి మండల తాసిల్దార్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా న్యూ డేమోక్రసి డివిజన్ కార్యదర్శి ఊడగుల లింగన్న మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి 6 గ్యారెంటీలను అమలు చేయాలని,ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్న నేటికి కూడా 6 గ్యారెంటీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు తక్షణమే ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి ఈ మధ్యకాలంలో సంభవించినటువంటి వర్షాలకు తెగిన చెరువులు,కుంటలు,రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేయాలని ఆవాస గృహాలు కోల్పోయినటువంటి పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు కేవలం ఉచిత బస్సు పేరుతోనే ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను నీరుగారుస్తుంది తక్షణమే 6 గ్యారంటీలను అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఊడుగుల పెద్ద లింగన్న,అనిల్,వల్లపు సాయిలు,నగరబోయిన సంపత్,నాగలి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన షేక్ ఖాదర్



కేసముద్రం,అక్టోబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం, అర్పనపల్లి గ్రామంలో కేసముద్రం,ఇనుగుర్తి మండల స్థాయి కబడ్డీ పోటీలను కమిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా షేక్ ఖాదర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు యువకులను, విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తాయని, గ్రామీణ స్థాయిలో ప్రోత్సాహం లభిస్తే గొప్ప క్రీడాకారులుగా తయారవుతారని, క్రీడలతో శారీరకంగా, మానసిక పటిష్టంగా తయారవుతారని తెలిపారు.కబడ్డీ క్రీడలు ఈనెల 8,9 తేదీలలో నిర్వహించబడుతాయని, డ్యాన్స్ పోటీలు ఈనెల 10 వ తేదీన సాయంత్రం నిర్వహించబడతాయని ఖాదర్ తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కబడ్డీ టోర్నమెంట్ ప్రధాన కార్యదర్శి ఏల్పుగొండ మధుకర్, ఉపాధ్యక్షులు గంధం రమేష్,కోశాధికారి గంధసిరి యాకాంబ్రం సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు షేక్ జాని, ప్రధాన కార్యదర్శి బుడిగబోయిన అశోక్, ఉపాధ్యక్షులు సింగని వెంకటేష్, కోశాధికారి సింగని మహేష్, గ్రామ పెద్దలు చీర వీరస్వామి సభ్యులు కందాల రమేష్, షేక్ చాంద్ పాష, పిట్టల సుధాకర్, గంధం భరత్, షేక్ అజిత్, షేక్ ముజాహిద్,షేక్ సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి.

**-కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన వరికెల..**



పరకాల రూరల్ అక్టోబర్ 7 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేసే రైతు భరోసా వెంటనే విడుదల చేస్తూ రుణ మాపి కానీ రైతులకు వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని నడికుడ మండలం నర్సక్క పల్లి గ్రామ రైతుబిడ్డ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, రైతుల కష్టాన్ని ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రుణమాఫీ చేసి, రైతు భరోసా అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ సతీమణికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి.

**సీపీఎం మండల నాయకులు మర్క సాంబయ్య.**

**తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన.యాకయ్య**

**ఉద్యోగం ఇప్పించాలని ఎంపీడీవో సి.హెచ్ నర్సింగరావు కు వినతి.**



తొర్రూరు అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి మృతి చెందిన కంటాయపాలెం ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ సతీమణి వీరబోయిన రచనకు ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం తొర్రూరు మండల నాయకులు మర్క సాంబయ్య కోరారు. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రమేష్ సతీమణి రచనతో కలిసి ఎంపీడీవో సిహెచ్ నర్సింగరావుకు ఇటీవల మృతి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సతీమణికి ఉద్యోగం ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్క సాంబయ్య మాట్లాడుతూ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో కంటాయపాలెం రోడ్డును డంపింగ్ యార్డ్ గా మార్చి పట్టణంలోని చెత్తనంతా రోడ్డు వెంట పోయడంతో పాత పరుపు బండికి తట్టుకొని క్రింద పడడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన వ్యక్తిని హాస్పటల్ కు తరలించడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. మున్సిపల్ అధికారులు మాట్లాడుతానని చెప్పి నేటి వరకు మాట్లాడకుండా దాటవేత ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు. కంటాయపాలెం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గ విధులు నిర్వహిస్తూ మరణించిన రమేష్ భార్యకు ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని అన్నారు. రమేష్ కు ఇద్దరు ఆడపిల్లలు మహన్విత నాలుగు సంవత్సరాలు ఆరాధ్య సంవత్సరం నర వయసు గల వారున్నారని అనేక సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై గ్రీవెన్స్ లో కూడా జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేయడం జరిగిందని ఎంపీడీవోకు తెలిపారు. వినతి పత్రం తీసుకున్న ఎంపీడీవో సిహెచ్ నర్సింగరావు స్పందించి ఉన్నతాధికారులకు తెలియజేసి ఉద్యోగం వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తొర్రూరు టౌన్ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య, సీపీఎం నాయకులు నరెడ్ల జితేందర్ రెడ్డి, ఎండి నజీర్, చిరబోయిన శ్రీనివాస్, మట్టపల్లి నరేష్, కుటుంబ సభ్యులు విరబోయిన కుమారస్వామి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# కొలువు తీరిన కొత్త పాలకవర్గం







**-మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన గంట సంజీవరెడ్డి**

కేసముద్రం,అక్టోబర్ 7, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ కొత్త పాలకవర్గం కొలువు తీరింది.రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సన్నిహితులు,కేసముద్రం మండలంలోని కల్వల గ్రామానికి చెందిన గంట సంజీవరెడ్డి సోమవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ చైర్మన్ గా గంట సంజీవరెడ్డి తో పాటు వైస్ చైర్మన్ గా మరిపెడ మండలంలోని బుర్హాన్ పురం గ్రామానికి చెందిన పెద్ద బోయిన ఐలయ్య, పాలకవర్గ సభ్యులుగా కేసముద్రం మండలంలోని కేసముద్రం విలేజ్ కు చెందిన సంకెపల్లి నారాయణరెడ్డి, ధన్నసరి గ్రామానికి చెందిన చింతకుంట్ల యాదగిరి, కేసముద్రం స్టేషన్ కు చెందిన మహమ్మద్ ఆయూబ్ ఖాన్, పెనుగొండ గ్రామానికి చెందిన కాకి విజయ,ఇనుగుర్తి కి చెందిన కొట్టం రాము, నారాయణపురం కు చెందిన గుగులోత్ వీరన్న, కేసముద్రం స్టేషన్ కు చెందిన చిదురాల వసంతరావు,ఓలం రమేష్, కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, మరిపెడ మండలం మూల మర్రి తండాకు చెందిన భూక్య అనిత,ఎడ్జెర్ల గ్రామానికి చెందిన గోపి మధుసూదన్, గుండెపూడికి చెందిన గడ్డం వెంకట్ రెడ్డి, చిన్న గూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన ఆవుల శ్రీనివాస్ తదితరులు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో పాటు పాలకవర్గ సభ్యులను మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వర రావు తో పాటు సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వ్యాపారస్తులు,మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి స్నేహితులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు నిర్వహించి మార్కెట్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, రైతులు, కార్మికులు,కార్మిక సంఘాలు,వ్యాపారులు, ప్రజల మన్ననలను పొందిన గంట సంజీవరెడ్డి మరోమారు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించడం పట్ల రైతులు, కార్మికులు, కార్మిక సంఘాలు,వ్యాపార వర్గాలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యం-మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

రైతుల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం అని నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మార్కెట్ ఆవరణలోని మొక్కజొన్న రాసుల వద్దకు వెళ్లి రైతులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రైతులు తేమ లేకుండా,నాణ్యమైన మొక్కజొన్నలు విక్రయానికి తీసుకువచ్చి గరిష్ట మద్దతు ధర పొందాలని, రైతుల సంక్షేమమే తమ ధ్యేయం అన్నారు.

# ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని మోకాళ్ళ ప్రదక్షణ చేసిన తండా రవి యాదవ్



తొర్రూర్ అక్టోబర్07 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవలే తొర్రూరు మండల కేంద్రంలో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక ఒక్క సారిగా కూలడంతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కి కాలు విరిగి బలమైన గాయాలు కావడంతో హైదరాబాదులో అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోని ప్రజల్లోకి వచ్చి పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కై పాటుపడాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చీకటాయపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తండా రవి యాదవ్ సోమవారం పాలకుర్తి లో గల శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ని 365 మెట్లపై మోకాళ్ళతో నడిచి సోమన్నను దర్శించుకుని మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా తండా రవి యాదవ్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అమెరికా లో విలాసవంతమైన జీవితం వదిలి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గత ఎన్నికల్లో పోటీ చేసి తనకు వీలు కాకుండా తనకు కోడల్ని నిలబెట్టి గెలిపించి ప్రజలకు సేవ చేస్తున్న అనుమాండ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి త్వరగా కోలుకొని ప్రజలకు మరింత సేవ చేయాలని ఈ పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీ నరసింహా స్వామి ఆశీస్సులు ఝాన్సీ రెడ్డి పై ఉండాలని మోకాళ్లతో గుడిమెట్లు ఎక్కి ప్రదక్షిణ చేసి పూజలు నిర్వహించానని అన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత,

- తహసిల్దార్ కల్వల సత్యనారాయణ





శాయంపేట, అక్టోబర్ 07,( సూర్య న్యూస్) : నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని తహసిల్దార్ కల్వల సత్యనారాయణ అన్నారు. శాయంపేట గ్రామంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని అలంకరించారు. తహసిల్దార్ సత్యనారాయణ పాల్గొనగా ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చేపట్టిన మహా అన్నదాన కార్యక్రమాన్ని తహసిల్దార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

## వట్టం సమ్మక్కకు నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు




కుంజ సూర్య కొత్తగూడ, అక్టోబర్ 07 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని గోపాలపురంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ వారి మాతృమూర్తి వట్టం సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైనారు సోమవారం రోజున వారి దశదినకర్మ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపి సమ్మక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన సంఘం నాయకులు కుంజ సూర్య ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు యువజన సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి చేయూత



ఇనుగుర్తి, అక్టోబర్ 07, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వం తండాకు చెందిన బానోతు సైదులు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిగా లక్ష్మీపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు మెంబర్ చెర్రగోని కిరణ్ కుమార్ సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కష్టాలలో సైతం మనోధైర్యాన్ని కోల్పోవద్దని సూచించాడు.అనంతరం వారి కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.

## మృతురాలు వట్టం సమ్మక్కకు నివాళులర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, సీతక్క




కొత్తగూడ అక్టోబర్ 07 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండలంలోని గోపాలపురంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ వారి మాతృమూర్తి వట్టం సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా సమ్మక్క దశదినకర్మ కు హాజరై వారి చిత్ర పటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు యువజన సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, షాదీముభారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



కాజీపేట అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య),బతుకమ్మ పండుగ ముందుగానే ఆడబిడ్డల కుటుంబాల్లో పండుగ చూడాలనే ముందుగానే చెక్కులను పంపిణి చేస్తున్నామని, చేసిన అభివృద్ధి ప్రతిపక్షాలకు కనపడటం లేదు అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కాజీపేట మండలానికి సంబందించిన 29 మంది లబ్ధిదారులకు 29,03,364 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్ )లో లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత చరిత్రలో నిలిచిపోయే విధంగా రైతులకు రూ. 18వేల కోట్లతో రుణమాఫీ చేసింది, ఇంకా రుణ విముక్తి కానీ రైతులకు కూడా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎళ్లీళిమాఫీ చేస్తే రాజీనామా చేస్తా అని పలికిన ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెయ్యారు అని ప్రశ్నించారు .ప్రజల సంక్షేమమే పరమాపదిగా ముందుకు వెళు తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష పార్టీలకు ప్రజల బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వాలు వేల కోట్లు లక్షల కోట్లు అంటూ సోషల్ మీడియాలలో వార్తలలో పత్రికలలో గాలిలో మేడలు కట్టిన మాదిరి చూపెట్టిన కూడా కాంగ్రెస్ పార్టీ ఆచరణలో పెట్టిందని అన్నారు. దూర దేశాలలో ఉంటూ కొన్ని చిన్న చిన్న యూట్యూబ్ ఛానల్ లు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వం పై నిందలు వేయడమే పనిగా పెట్టుకున్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన సీఎం సహాయ నిది చెక్కులను సైతం తీసుకు వచ్చి పంపిణి చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్ కార్యాలయం కు వచ్చిన ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 5 మంది లబ్దిదారులకు రూ. 2,00,500 రూపాయల విలువ గల సీఎం సహా నిది చెక్కులను లబ్దిదారుల కుటుంబాలకు అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు జక్కుల రవీందర్, మామిండ్ల రాజు, సయ్యద్ విజయశ్రీ రాజాలి, ఏనుగు మానస రామ్ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, కుమారస్వామి, సుంచు అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాసిల్దార్ భావ్ సింగ్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జరిగిన లలితా పంచమి పూజలు మరియు సువాసిని పూజలు



కాజీపేట అక్టోబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)కాజీపేట శ్వేతార్క గణపతి క్షేత్రంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం లలిత త్రిపుర సుందరి పూజలు మరియు స్కంద మాత పూజలు ఘనంగా జరిగాయి. స్కందమాతను నవరాత్రుల్లో ఐదో రోజున కొలుస్తారు. ఈమె చతురుజే. ఈమె ఒడిలో కుమారస్వామి ఉంటారు. స్కందమాతను పూజించడం వల్ల కోరిన కోరి కలన్నీ నెరవేరుతాయని చెబుతారు. దుర్గామాత అవతారం తన కుమారుడైన కార్తికేయుడిని వడిలో మోస్తుంది అత్యంత పవిత్రమైనది అదుతీమైన రూపంగా చెప్పబడింది. ఈ అవతారంలో దేవత చాలా సంతోషంగా మరియు ఆహ్లాదకరమైన భావోద్వేగంతో కనిపిస్తుంది. దేవత యొక్క ఈ అవతారాన్ని పూజించడం వలన అమ్మవారి, సుబ్రమణ్య స్వామి ఇద్దరి ఆశీర్వాదాలు పొందవచ్చు. ఈ అవతారాన్ని పూజించడం వలన భక్తులు జీవితంలోని అనేక సమస్యల నుండి విముక్తి పొందుతారని ఐనవోలు సాయికృష్ణ శర్మ భక్తులకు తెలిపారు. అనంతరం నేటి సువాసినీపూజలో రాజకుమార్ కల్పన దంపతులు బ్రాహ్మణ ముత్తైదువకు సువాసినీపూజను జరిపారు. అనంతరం భక్తులకు హారతి తీర్థ ప్రసాదాలు అందజేసి మహా అన్నప్రసాద వితరణ జరిగింది.

## ఘనంగా నూనావత్ రమేష్ జన్మదిన వేడుకలు



గూడూరు అక్టోబర్ 7 మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం రోజున మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ పుట్టినరోజు సందరరేగా మండలంలోని పలు గ్రామ పంచాయతీల నుండి తన అభిమానులు కాంగ్రెస్ నాయకులు ఎన్ రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# చిన్నారి అక్షర ను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



## -దొమ్మటి, ఇనగాల

పరకాల రూరల్ అక్టోబర్ 7 మేజర్ న్యూస్: పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో పల్లెబోయిన మమత-రాజు దంపతుల ఏకైక కుమార్తె .అక్షర నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఆముదాలపెల్లి మల్లేష్, మాజీ ఉప సర్పంచ్ క్రాంతి పల్లెబోయిన శ్రీనివాస్ దాసరపు ప్రేమ్ కుమార్ ,రవీందర్ మోహన్ మండల,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తా

## -పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి.

శాయంపేట, అక్టోబర్ 07, (సూర్య న్యూస్ ) : శాయంపేట మార్కెట్ యార్డ్ అభివృద్దికి తన వంతు సహకారం అందిస్తానని పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డును సోమవారం ఆయన సందర్శించి పరిశీలించారు. మార్కెట్ యార్డ్ లో ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, డైరెక్టర్లు శానం కుమారస్వామి, వైద్యుల వెంకట రాజిరెడ్డి, నాయకులు దుబాసి కృషమూర్తి, రంగు బాబు పాల్గొన్నారు.



# గాజాపై మారణహోమాన్ని ఆపండి





## పేద పద్మశాలి విద్యార్థులకు పోపా బాసటగా నిలుస్తుంది

### జిల్లా పద్మశాలి పోపా అధ్యక్షుడు బుధారపు శ్రీనివాస్

నర్సింహులపేట,అక్టోబర్07 సూర్య మేజర్ న్యూస్: పద్మశాలి పేద విద్యార్థులకు పోపా బాసటగా నిలుస్తుందని జిల్లా అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్(పోపా) అధ్యక్షుడు బుధరపు శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో పోపా మండల అధ్యక్షుడు కొండబత్తిని రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను పోపా అందిస్తుందని అన్నారు.పద్మశాలి కులస్తుల్లో పదవ తరగతి నుంచి ఇంటర్,పీజీ, ఎంబిబిఎస్,బిఎం ఎస్,బిడిఎస్,ఐఐటి,ఎన్ఐటి, త్రిబుల్ ఐటీ లలో అడ్మిషన్ సాధించిన వారికి మరియు ఇంటర్ పదవ తరగతిలో ఉత్తమగ్రేడ్లు సాధించిన ప్రతిభావంతులైన పద్మశాలి విద్యార్థిని,విద్యార్థుల కు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు,రాష్ట్రస్థాయి క్రీడా పథకాలు సాధించిన వారికి కూడా పద్మశాలి ప్రతిభా పురస్కార్ 2024 అవార్డులు,జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈనెల 11న తొర్రూరులో వందేమాతరం ఫౌండేషన్ అవార్డులు అందజేస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తమ మార్కుల మెమో ఇతర వివరాలు ఈ నెల 9వ తేదీ వరకు ఫోన్ 9441670180,9441055082 నెంబర్లకు తెలపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య,కోశాధికారి మాధ శ్రీనివాస్,ఉపాధ్యక్షులు కొండ్లె యాకన్న,తుమ్మ నాగేశ్వర్,చందా రవీంద్ర కుమార్,జంజిరాల రవీందర్ ,దాసరి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్( 7 )) అయినవోలు మండల కేంద్రంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన దౌత్ బాజీ శ్రావణీ (17), కూకట్ల రాజు (25) నిన్న సాయంత్రం వ్యవసాయ పనులు చేస్తుండగా పిడుగుపాటుకు గురై మరణించడంతో , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇరువురి పార్థివదేహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ఇండియాతో పాటు ప్రపంచం అండగా నిలవాలి

### సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, బొట్ల చక్రపాణి

హనుమకొండ , అక్టోబర్ 07, మేజర్ న్యూస్ : గాజాపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న మారణహోమాన్ని వెంటనే ఆపాలని ఏడాదికి పైగా సాగుతున్న భయంకరమైన మిలటరీ దాడుల వల్ల గాజా ప్రజలు దిక్కుతోచని స్థితిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారని భారత్ తో పాటు ప్రపంచ దేశాలు అండగా నిలవాలని సిపిఐ, సిపిఎం వజిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, బొట్ల చక్రపాణి అన్నారు. సోమవారం వామపక్ష పార్టీల పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ వద్ద సిపిఐ, సిపిఎం, ఆర్ఎస్పీ, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యం లో నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కర్రె భిక్షపతి, బొట్ల చక్రపాణి మాట్లాడుతూ గాజా జనాభాలో 8 శాతం మంది ప్రజలు యుద్ధం వల్ల నష్టపోయారని చెప్పారు. హాస్పటల్ , పాఠశాలలు, దేవాలయాలు జనసమూహాల పైన దాడుల వల్ల 41లక్షల మంది మరణిస్తే, మరికొందరు ఆచూకి లేకుండా పోయారని పేర్కొన్నారు. క్షతగాత్రుల సంఖ్య లెక్కించకుండా ఉందని ఇండియా, అరబ్ దేశాలతో పాటు ప్రపంచం పాలస్తీనియన్లకు అండగా నిలవాలని వారు కోరారు. ప్రపంచంలోనే అత్యంత కౄరమైన, అనాగరిక మిలటరీ వ్యవస్థను కలిగి ఉన్న ఇజ్రాయిల్ పాలస్తీనియన్ల హక్కులను కాలరాస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ దేశానికి ఒక జాతీయత ఉంటుంది. కానీ ఇజ్రాయిల్ కు మాత్రం ఆ దేశం మిలటరీనే జాతీయత అని ఎద్దేవా చేశారు. ఆయుధ సంపదతో చైనా, భారత్, గల్ఫ్ తదితర దేశాలను తన గుప్పిట్లో పెట్టుకుని పాలస్తీనాతో పాటు పలు పశ్చిమాసియా దేశాలపై మిలటరీ దాడులకు పాల్పడుతున్నదని అన్నారు. పాలస్తీనా భూ బాగాన్ని అక్రమించుకుని అమెరికా అండదండలతో ఆ దేశ ప్రజలపై చేస్తున్న దారుణాలకు అంతులేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. గాజా వీధులు నిత్యం రక్తంతో తడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలస్తీనా వాసులు స్వేచ్ఛ కోసం చేస్తున్న పోరాటాలను హమాస్ తో ముడిపెట్టి వారిపై పైశాచిక దాడులకు తెగబడుతోందని అన్నారు. ప్రపంచం ముందు వారిని ఇస్లామిక్ తీవ్రవాదులుగా ముద్ర వేసేందుకు కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి కౌడగాని శివాజీ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గంగుల దయాకర్ లు మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నేతలు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జి రాములు దోగ్గర తిరుపతి, వంకుడోత్ వీరన్న, మంద సంపత్ ,భాను నాయక్, సిపిఐ జిల్లా నేతలు అశోక్ స్టాలిన్ మద్దెల ఎల్లేష్, మునిగాల బిక్షపతి మాలోత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్ఐ మాలోత్ సురేష్



నర్సింహులపేట, అక్టోబర్ 07 సూర్య మేజర్ న్యూస్. నిరుద్యోగ యువత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ మాలోత్ సురేష్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో త్రేడ్జ గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సౌజన్యంతో నేడు మంగళవారం ఏబీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేశారన్నారు.కనీస వేతనం రూ.12000 నుంచి మొదలవుతుందని 10వ తరగతి, ఇంటర్,డిప్లమో,ఐటిఐ,డిగ్రీ, ఎంబీఏ,ఎంసీఏ,బీటెక్ అండ్ ఫార్మసీ మొదలగు విద్యార్హతలు కలిగిన యువతి,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరినట్లు చెప్పారు.జాబ్ మేళాకు హాజరయ్యే యువతి,యువకులు వాల్ పేపర్ లోని స్కానర్ ద్వారా స్కాన్ చేస్తే బయోడేటాఫామ్ వస్తుందని, అందులో ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.బయోడేటా ఫామ్ తో పాటు తమ అర్హతలు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరుకావాలని ఆయన తెలిపారు.



## బెల్ట్ షాప్‌పై నియంత్రణ శూన్యం రామిళ్ళ రాజబాబు

### ప్రజావాణిలో ఫిర్యాదు

కాటారం ,అక్టోబర్ 0 7, మేజర్ సూర్య న్యూస్ : కాటారం సబ్ డివిజన్ లో బెల్ట్ షాపులపై అధికారుల నియంత్రణ శూన్యంగా కనబడుతుందని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రామిళ్ళ రాజబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజబాబు మాట్లాడుతూ ప్రజావాణిలో బెల్ట్ షాపులపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులకు పట్టింపు లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని, బ్రాండెడ్ మధ్యాన్ని మద్యం షాపులలో నిల్వ ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.